
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి



మంగళవారం ఉష్ణోగ్రత ఖమ్మం : గరిష్ఠం 29 । కనిష్ఠం 19 | భద్రాద్రి : గరిష్ఠం 31 । కనిష్ఠం 21 బుధవారం, 17 జనవరి 2024

మళ్లీ కలిసేనా?



- అశాస్త్రీయ విభజనతో నష్టపోయిన ఉమ్మడి జిల్లా
- పునర్విభజనకు కమిషన్ వేసే యోచనలో ప్రభుత్వం
- ముక్కలు, చెక్కలుగా ఇల్లెందు, భద్రాచలం సెగ్మెంట్లు
- సీఎం రేవంత్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్న జిల్లావాసులు

ఇల్లెందు, జనవరి 16: రాష్ట్ర, జిల్లా విభజనలతో ముక్కలు చెక్కలైన ఉమ్మడి ఖమ్మం జిల్లా తన చారిత్రక ప్రాధాన్యాన్ని కోల్పోయింది. గత ప్రభుత్వం చేపట్టిన అశాస్త్రీయ జిల్లా విభజనలతో ఉమ్మడి జిల్లా ప్రాంతాలు నాలుగు జిల్లాల్లోకి వెళ్లాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పునర్విభనకు కమిషన్ వేయాలని నిర్ణయించడంతో ఉమ్మడి జిల్లా ప్రజల్లో నూతన ఆశలు చిగురిస్తున్నాయి. తెలంగాణ ఆవిర్భావ సమయంలో ప్రజల మనోభావాలకు విరుద్ధంగా చేపట్టిన మొదటి విభజన, ఆ తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన జిల్లాల విభజన సందర్భంగా జిల్లా ప్రజల అభీష్టం కానీ, ఇక్కడి ప్రజల అభిరుచులు, ఆకాంక్షలు, మనోభావాలను గుర్తించకుండా చేపట్టిన విభజనను చక్కదిద్దేందుకు తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు స్వాగతిస్తున్నారు. పచ్చని అడవులు, సింగరేణి నల్లబంగారం గనులు, గలగల పారే గోదివరి, కిన్నెరసాని, శబరి, మున్నేరు, తాలిపేరు వంటి జీవనదులు, ఆదివాసీగిరిజనులు, ఆంధ్రా-తెలంగాణ ప్రజల సహజీవనంతో, విభిన్న రాజకీయ పరిణామాలకు, సంచలన ఎన్నికల తీర్పులకు, రాజకీయ చైతన్యాలకు ప్రతీకగా వెలుగొందిన ఉమ్మడి జిల్లా కళతప్పిన చరిత్రకు తాజాగా ఎన్నికైన ప్రభుత్వం పునరుజ్జీవం కల్పిస్తుందన్న ఆశతో ఉమ్మడి జిల్లా ఎదురుచూస్తోంది.

1953లో ఏర్పాటు.. 2016లో చెల్లాచెదురు

పాలనా సౌలభ్యం కోసం 1953లో ఖమ్మం జిల్లా ఏర్పడింది. అప్పటివరకు వరంగల్ జిల్లాలో అంతర్భాగంగా ఉన్న ఖమ్మం, మధిర, ఇల్లెందు, బూర్గంపాడు, పాల్వంచ, తూర్పుగోదావరి జిల్లాలోని భద్రాచలం, అశ్వారావుపేట, వెంకటాపురం డివిజన్లను విడదీసి ఖమ్మం జిల్లాలో విలీనం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు 46 రెవెన్యూ మండలాలుగా ఉన్న ఉమ్మడి జిల్లా రాష్ట్రాల పునర్విభజనతో స్వరూపం కోల్పోయింది. 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం జిల్లా అనంతమైన త్యాగాలు చేసింది. ఏపీలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఖమ్మం జిల్లాకు చెందిన వేలేరుపాడు, కుక్కునూరు, కూనవరం, చింతూరు, వరరామచంద్రాపురం మండలాలతో పాటు భద్రాచలం, భూర్గంపాడు మండలాల్లోని అనేక గ్రామాలను ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేశారు. ఆ తరువాత 2016లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజనలోనూ ఉమ్మడి జిల్లాకు తీవ్ర నష్టం జరిగింది. పాలనా సౌలభ్యం అంటూ పొంతనలేకుండా అశాస్త్రీయంగా పలు మండలాలను విడదీసి వేర్వేరు జిల్లాల్లో కలిపారు. ఈ క్రమంలో జిల్లాకు చెందిన బయ్యారం, గార్ల మండలాలను నూతనంగా ఏర్పాటు చేసిన మహబూబాబాద్ జిల్లాలో, వెంకటాపురం, వాజేడు మండలాలను ములుగు జిల్లాలో కలిపారు. అయితే ఆయా మండలాలను భౌగోళికంగా వేర్వేరు జిల్లాల్లో కలిపినా శాసనసభ నియోజకవర్గాలుగా భద్రాద్రి కొత్తగూడెం పరిధిలోనే కొనసాగుతుండటం గమనార్హం. అంతేకాకుండా ఇల్లెందు నియోజకవర్గ పరిధిలో ఉన్న కామేపల్లి మండలం ఖమ్మం జిల్లాలోనూ ఇల్లెందు, టేకులపల్లి మండలాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ గార్ల, బయ్యారం మండలాలు మహబూబాబాద్‌లో కలిపారు. అదే విధంగా ములుగు జిల్లాలో చేర్చిన వెంకటాపురం, వాజేడు మండలాలు భద్రాచలం నియోజకవర్గంలో ఉండటం గమనార్హం. దాంతో ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇల్లెందు నియోజకవర్గం సమస్యలపై మూడు జిల్లాల అధికారులతో సమన్వయం చేయాల్సి రావడంతో పాటు జిల్లాకేంద్రాల్లో నిర్వహించే సమావేశాలకు హాజరయ్యేందుకు శ్రమించాల్సి వస్తోంది. అదేవిధంగా భద్రాచలం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించే ప్రజాప్రతినిధులు అటు భద్రాది కొత్తగూడెం ఇటు ములుగు జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవాల్సి వస్తోంది. ఒక్కో ఎమ్మెల్యే రెండు, మూడు జిల్లాల్లో జరిగే సమావేశాలకు హాజరుకావడం, జడ్పీలు, ప్లానింగ్ బోర్డు సమావేశాలకు వెళ్లాల్సి రావడంతో అధికార యంత్రాంగంపై పట్టు సాధించలేకపోతున్నారు. అంతేకాకుండా ఖమ్మం, భద్రాది కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి, మహబుబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ పథకాలు, భద్రాచలం ఏటూరునాగారం ఐటీడీఏలు అమలు చేయల్సి ఉంది.

ఒక్కో ఐటీడీఏ వేర్వేరు జిల్లాల అధికార యంత్రాంగాలతో వేర్వేరు జిల్లాల ప్రజాప్రతినిధులతో సమన్వయం సాధించడంలో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లు అధికారులే కాక ప్రజాప్రతినిధులు సైతం వాపోతున్నారు. 2016లో జరిగిన జిల్లాల విభజన స్థానిక మండలాల ప్రజల మనోభావాలు, అకాంక్షలకు విరుద్ధంగా ప్రభుత్వ పెద్దలు ఇష్టారాజ్యంగా చేర్పులు, మార్పులు చేశారన్న అవేదన విలీన మండలాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఖనిజ సంపద, వనరులు ఉమ్మడి జిల్లా దాటిపోయాయి. అనేక ఉద్యమాలతో కాపాడుకున్న బయ్యారం ఇనుప ఖనిజ గనులు, గార్ల బ్రైటీస్ నిక్షేపాలను, వాటిపై హక్కులను ఖమ్మం జిల్లా కోల్పోవాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా పునర్విభజన మూలంగా విద్యార్థులు, నిరుద్యోగులు స్థానికతను కోల్పోయరు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో విలీనం చేసిన మండలాల్లోని రెసిడెన్షియల్, గురుకుల విద్యాసంస్థల్లో చదువుకున్న అభ్యర్థులు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన వారు కాగా సొంత జిల్లాలోనే స్థానికేతరులుగా పరిగణిస్తున్న పరిస్థితి ఏర్పడింది. అదేవిదంగా ఉమ్మడి జిల్లాల నుంచి ఇతర జిల్లాలో కలిపిన మండలాల నిరుద్యోగులు విలీన మండలాల్లో స్థానికేతర అభ్యర్థులుగా మారారు. ఈ పరిణామాలతో ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో కలిపిన వాజేడు, వెంకటాపురం, గార్ల, బయ్యారం, మండలాల ప్రజలు తమని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చేర్చాలని కోరుతున్నారు. విభజన దశలో తమ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోలేదని ఆవేదన చెందుతున్నారు.

తక్కువ మండలాలతో జిల్లాల ఏర్పాటు

2016లో జరిగిన జిల్లాల పునర్విభజనలో కొన్ని జిల్లాలను అతి తక్కువ మండలాలతో ఏర్పాటు చేశారు. తదనంతరం అనేక కొత్త మండలాలు ఏర్పాటు చేస్తూ వాటి సంఖ్యను పెంచారు. పొరుగున ఉన్న మహబూబాబాద్ జిల్లాను తొలుత పది పాత మండలాలతో, ఖమ్మం నుంచి గార్ల బయ్యారం మండలాలను కలిపి ఏర్పాటు చేశారు. అనంతరం నూతనంగా ఆరు మండలాలను ఏర్పాటు చేసి నేడు 18మండలాల జిల్లాగా మహబూబాబాద్‌ను చూపిస్తున్న పరిస్థితి ఉంది. అదేవిదంగా రాష్ట్ర వ్యాప్తంగా ములుగు జిల్లాను 9 మండలాలతో, జనగాం జిల్లా 13 మండలాలు, వనపర్తి జిల్లా 14, గద్వాల జిల్లా 12 మండలాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 11 మండలాలు, రాజన్న సిరిసిల్ల జిల్లా 13, పెద్దపల్లి జిల్లాను 14 మండలాలతో ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న జిల్లాల వల్ల ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా పునర్విభజనకు యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి సైతం ప్రకటించడంతో విభజనలతో నష్టపోయిన, ప్రభావాన్ని కోల్పోయిన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పూర్వవైభవం లభించాలన్న ఆకాంక్షను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు.



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాద్రిలో
భక్తుల సందడి

- రామయ్యకు అంగరంగ వైభవంగా రథోత్సవం
- ఐదు రోజులుగా రూ.55 లక్షల వరకు దేవస్థానానికి ఆదాయం



భద్రాచలం, జనవరి 16: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయానికి ఐదు రోజులుగా భక్తుల తాకిడి అధికమైంది. సంక్రాంతి సెలవులు కావడంతో ఈ ఐదు రోజుల్లో 50వేల మందికి పైగా భక్తులు రామయ్యను దర్శించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి భక్తులు భద్రాచలం చేరుకోవడంతో దేవస్థానం పరిధిలోని కాటేజీలు, సత్రాలు పూర్తిగా నిండి పోయాయి. పట్టణంలోని వివిధ లాడ్జీల్లోనూ ఖాళీలు లేవు. ఇక దేవస్థానానికి రూ.55 లక్షల వరకు ఆదాయం సమకూరిందని అంచనా.

రామయ్యకు రథోత్సవం

సంక్రాంతి పర్వదినం సందర్భంగా సీతారామచంద్రస్వామికి సోమవారం రాత్రి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా యాగశాలలో ప్రత్యేక హోమం నిర్వహించి పూర్ణాహుతి గావించారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామిని మేళతాళాలతో రథం వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక అలంకరణ చేసిన అనంతరం జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అంటూ భక్తుల జయ జయ ధ్వానాల మధ్య స్వామి వారికి రథ సేవ నిర్వహించారు. ఈ సమయంలో వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కాగా భోగిపండుగ రోజున గోదాదేవి, రంగనాథుల కల్యాణం నిర్వహించగా సోమవారం రాత్రి రామాలయంలో రాజగోపురం వద్ద ప్రణయ కళాహ ఉత్సవం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఇదిలా ఉండగా సీతారామచంద్రస్వామికి నిత్యకల్యాణ మండపంలో నిత్యకల్యాణం నిర్వహించారు. కనుమపండుగ సందర్భంగా భద్రాద్రి దేవస్థానానికి చెందిన శ్రీగోకుల రామంలో ఉన్న గోశాల్లో గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఏఈవోలు శ్రవణ్‌కుమార్, భవానీ రామకృష్ణారావు, పర్యవేక్షులు నిరంజన్‌కుమార్, ఈవో సీసీ వెంకటేశ్వరరావు, వైదిక పరిపాలన సిబ్బంది ఎస్టీజీ అంతర్వేది కృష్ణమాచార్యులు, రాఘవాచారులు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





జైపాల్‌రెడ్డికి మంత్రుల నివాళి కేంద్రమాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి జయంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులోని ఆయన సమాధి వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ క్రమంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాళులర్పించి.. జైపాల్‌రెడ్డి సేవలను గుర్తుచేసుకున్నారు.

అభివృద్ధి అనేది సమష్టి బాధ్యత

- మధిర ప్రజల రుణం తీర్చుకుంటా
- దేశంలో అదిపెద్ద డెయిరీని నెలకొల్పుతాం
- సంపదను సృష్టించి పేదలకు పంచుతాం
- పౌరసన్మానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- గతపాలకులు రాష్ట్రంలో ఆర్థిక అరాచకం చేశారని వ్యాఖ్య



భట్టిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోనకల్, జనవరి 16: అభివృద్ధి అనేది సమష్టి బాధ్యతని, మధిర ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని మరువలేనని వారి రుణం తీర్చుకుంటానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బోనకల్‌లో మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌరసన్మాన కార్యక్రమానికి ఆయన తన సతీమణి మల్లు నందినితో కలిసి హాజరయ్యారు. తొలుత ఆయనకు కార్యకర్తలు, ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ తాను వారానికి ఒకరోజు మధిర నియోజకవర్గంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. దేశంలోనే అతి పెద్ద డెయిరీని నియోజకవర్గంలో నెలకొల్పి మహిళలను బాగస్వామ్యులుగా చేస్తామన్నారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని, పారిశ్రామక రంగాన్ని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. సంపదను సృష్టించి పేదలకు పంచుతామని, గత పాలకులు పదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక అరాచకం సృష్టించారని ఆరోపించారు. పదేళ్లలో బీఆర్ఎస్ పాలకులు ప్రజలను రూ.7లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని, కాళేశ్వరంతో ప్రజాధనం వృథా అయ్యిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేలా ఇందిరమ్మ రాజ్యం ముందుకు సాగుతుందని, ఆరుగ్యారంటీల మీద విమర్శలు చేస్తున్నవారికి వారంటీ, గ్యారంటీలతో పాటు కాలం చెల్లిందని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండు అమలు చేశామని మిగిలిన వాటి అమలుకు వడివడిగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, రాయల నాగేశ్వరావు, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కోట రాంబాబు, పైడిపల్లి కిషోర్ కుమార్, కర్నాటి కోటి, నల్లమల వెంకటేశ్వరావు, జడ్పీటీసీ మోదుగు సుధీర్, గాలి దుర్గారావు, రమేష్, సైదా నాయక్, మరీదు శ్రీనివాసరావు, యంగల ఆనందరావు, తోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భట్టి కలకోట గ్రామంలో పీసీసీ సభ్యుడు పైడిపల్లి కిషోర్ కుమార్ నివాసంలో అభివృద్ధి అంశాలపై చర్చించారు.

కత్తులుదూసిన కోళ్లు..

- ఏపీ సరిహద్దు గ్రామాల్లో జోరుగా కోడిపందాలు
- ఉమ్మడిజిల్లా నుంచి భారీగా తరలిన పందెంరాయుళ్లు



ఎన్టీఆర్ జిల్లా కాకర్లలో తలపడుతున్న కోళ్లు

అశ్వారావుపేట రూరల్/ సత్తుపల్లి/ వేంసూరు / ఎర్రుపాలెం/ వైరా, జనవరి 16: సంక్రాంతి నేపథ్యంలో ఏపీలోని సరిహద్దు గ్రామాల్లో కోడిపందాలు జోరుగా సాగాయి. మూడు రోజుల పాటు అడ్డూ అదుపూ లేకుండా సాగిన ఈ పందాలను తిలకించేందుకు తెలంగాణ జిల్లాల నుంచి భారీగా పందాలరాయుళ్ల తరలగా.. బిరుల వద్ద రూ.కోట్లు చేతులు మారాయి. సాధారణ ప్రజల మొదలు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, పలురంగాల ప్రముఖులు, ఉద్యోగులు ఏపీ బాటపట్టారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లామీదుగా ఏపీ వైపునకు వెళ్లే రహదారులు రద్దీగా మారాయి. భద్రాద్రి జిల్లాలోని అశ్వారావుపేటకు సరిహద్దులో ఉన్న ఏపీ గ్రామాలైన తాటాకులగూడెం, కామయ్యపాలెం, పూచికపాడు, దర్బగూడెం, టీ నర్సాపురం, చింతలపూడి, కుక్కునూరు, చీరవల్లి, వేలేరుపాడు, శ్రీనివాసపురం, జంగారెడ్డిగూడెంతో పాటు భీమవరం, తాడేపల్లిగూడెం, సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాలకు ఆనుకుని ఉన్న సీతానగరం, చింతంపల్లి, రాఘవాపురం, చీమలపాడు, కాకర్ల, కొండ్రాయిపాలెం, పర్వతాపురం, చిన్నమల్లేల, కొర్లమండ, లక్ష్మీపురం, వామకుంట్ల, ముష్టికుంట్ల తిరువూరు, మల్లేల, కాకర్ల కొర్లమండ, గంపలగూడెం మండలం నెమలి కొణిజర్ల, ఊటుకూరు, పెనుగంచిప్రోలు, సమీపంలోని కాకర్ల, మల్లెల, ఊటుకూరు, మైలవరం, దెందులూరు, వత్సవాయి, మురుసుమిల్లి, గంగినేని, వీరులపాడు, పెనుగొలను, రుద్రారం, పొందుగుల, రెడ్డిగూడెం తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన బిరులకు తెలంగాణ నుంచి ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి జనం తరలివెళ్లారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా నిర్వహించిన కోడిపందాలతో పాటు ఆ స్థావరాల వద్ద సాగిన గ్యాంబ్లింగ్ ఆటలు, మద్యం అమ్మకాల నేపథ్యంలో డబ్బు రూ.కోట్లలో చేతులు మారిందన్న చర్చ జరుగుతోంది. ఇక మళ్లీ సంక్రాంతి వరకు తమకు గుర్తుండిపోయేలా కోళ్లతో సెల్ఫీలు తీసుకుంటూ.. గ్రూప్ ఫొటోలతో హల్చల్ చేశారు. ఇక కొన్ని బిరుల వద్ద బంపర్‌ప్రైజులుగా ఇచ్చేందుకు నిర్వాహకులు కార్లను కూడా ఉంచడం గమనార్హం.





ఎన్టీఆర్ జిల్లా ఊటుకూరులో కోడిపందాలను తిలకిస్తున్న ఏపీ, తెలంగాణ జనం



అశ్వారావుపేట సరిహద్దు తాటాకులగూడెంలో కోడిపందెం

తీరు మారాలి

- సింగరేణి మెడికల్ బోర్డు నిర్వహణలో ఇష్టారాజ్యం
- పైరవీలతోనే సర్టిఫికెట్లు జారీ చేసిన వైనం
- నిజంగా అన్‌ఫిట్ అయిన కార్మికులకు అన్యాయం
- త్వరలో మరోసారి మెడికల్‌బోర్డు ఏర్పాటుకు సన్నాహాలు

రుద్రంపూర్(సింగరేణి), జనవరి 16: తెలంగాణలో అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణిలో అనారోగ్యం బారినపడిన కార్మికులను అన్‌ఫిట్ చేసి వారి వారసులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలకోసం ఆనాటి ప్రభుత్వం మెడికల్‌బోర్డును ఏర్పాటు చేసింది. అయితే ఈ మెడికల్ బోర్డులో భారీగా అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలున్నాయి. ఆనాటి ప్రభుత్వ పెద్దలు, గుర్తింపు కార్మికసంఘం నేతల కనుసన్నల్లోనే మెడికల్ బోర్డు నిర్వహించి భారీగా ఆర్థిక లావాదేవీలు చేశారనే ప్రచారం ఉంది. పైరవీ చేసుకున్న కార్మికులు మాత్రమే మెడికల్ అన్‌ఫిట్ అయి అనారోగ్యం ఉన్న కార్మికులు ఫిట్‌ఫర్ జాబ్‌కు ఎంపికయ్యారనే ఆరోపణలున్నాయి. కారుణ్య నియామకాల ద్వారా కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలనే ఆశతో కొందరు కార్మికులు పైరవీకారులను ఆశ్రయించడంతో మెడికల్‌బోర్డులో పైరవీలకు ప్రాధాన్యం పెరిగింది. సింగరేణి వ్యాప్తంగా వివిధ ఏరియాల్లో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించి మూడు నుంచి ఐదు నెలల మధ్య మెడికల్‌బోర్డు నిర్వహించారు. దీంతో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో సింగరేణి విస్తరించి ఉన్న 11 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం, శాసనసభ ఎన్నికల అనంతరం జరిగిన సింగరేణి గుర్తింపు కార్మికసంఘం ఎన్నికల్లో సైతం సింగరేణి కార్మికులు మార్పు కోరుకుని ఆనాటి ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘాన్ని పక్కన పెట్టి సీపీఐ అనుబంధ ఏఐటీయూసీకి కార్మికులు పట్టం కట్టగా కాంగ్రెస్ అనుబంధ కార్మికసంఘమైన ఐఎన్‌టీయూసీకి ఆరు ఏరియాల్లో ప్రాతినిధ్య సంఘంగా అవకాశం కల్పించారు. అసెంబ్లీ ఎన్నికలు, సింగరేణి గుర్తింపు ఎన్నికల నేపథ్యంలో నిబంధనల ప్రకారం నాలుగు నెలలకుపైగా మెడికల్ బోర్డు ఏర్పాటును నిలిపివేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం సింగరేణిలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత మెడికల్ బోర్డు త్వరలో నిర్వహించనున్నారు. ఈ మెడికల్ బోర్డులోనైనా పైరవీలకు అవకాశం లేకుండా నిజంగా అనారోగ్యానికి గురైన కార్మికులు అన్‌ఫిట్ అయ్యే అవకాశం ఉందా అనేది చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే సింగరేణిలో ఇప్పటివరకు 105 మెడికల్ బోర్డులు నిర్వహించగా 20,382మంది హాజరయ్యారు. ఇందులో 12,085మంది కార్మికులు అన్‌ఫిట్ పొంది తమ వారసులకు ఉద్యోగఅవకాశం కల్పించగా, 3,371 మంది ఫిట్‌ఫర్ జాబ్ పొందారు. భూగర్భగనుల్లో పని చేస్తున్న 917మంది కార్మికులకు సర్ఫేస్ విధులను కేటాయించారు. 1,480మంది కార్మికులు మెడికల్ బోర్డుకు గైర్హాజరయ్యారు. సింగరేణి మెడికల్ బోర్డులో అవకతవకలను అరికట్టాలనే ఉద్దేశంతో మెడికల్‌బోర్డుకు నిమ్స్ వైద్యులను నియమించారు. ఈ నేపథ్యంలో ఈసారి జరిగే మెడికల్‌బోర్డయినా సక్రమంగా జరుగుతుందా అని కార్మికులు ఎదురు చూస్తున్నారు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేనికి అస్వస్థత

- గుండె సంబంధ సమస్యతో ఖమ్మం ఆసుపత్రిలో చేరిక
- అనంతరం హైదరాబాద్ ఏఐజీకి తరలింపు



ఖమ్మం సంక్షేమ విభాగం / ఖమ్మం రూరల్, జనవరి 16: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం మాజీ ఎంపీ, ఖమ్మం మాజీ ఎమ్మెల్యే తమ్మినేని వీరభద్రం అస్వస్థతకు గురయ్యారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తన స్వగ్రామమైన ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లిలో ఉంటున్న ఆయన పార్టీ జాతీయ, రాష్ట్రస్థాయితో పాటు పలు జిల్లాల్లో జరుగుతున్న సమావేశాలు, కార్యక్రమాలకు హాజరవుతున్నా. అయితే వారం రోజులుగా తెల్దారుపల్లిలోనే ఉన్న ఆయనకు సోమవారం రాత్రి గుండెనొప్పి అనిపించటంతో కుటుంబ సభ్యుల, పార్టీ నాయకుల సహాయంతో ఖమ్మంలోని ఆరోగ్య గుండె ఆసుపత్రికి తరలించి వైద్యసేవలు అందించారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం హార్ట్‌బీట్ పెరగటంతో గుండె నిపుణుల సూచనల మేరకు తమ్మినేని వీరభద్రం కుమార్తెతో పాటుగా పార్టీనాయకులు ఆయన్ను హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పటల్‌కు తరలించారు. అయితే 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం ఎమ్మెల్యేగా తమ్మినేని వీరభద్రం విజయం సాధించగా.. ఆ సమయంలో ఖమ్మంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తుండగా అభిమానులు తమ్మినేనిపై గులాల్ పోశారు. ఆ రంగు నోరు, ముక్కు, గొంతులోకి పోయి తమ్మినేని అస్వస్థతకు గురవడంతో హైదరాబాద్ తరలించగా.. నాడు వైద్యులు స్టెంట్ వేశారు. నాటినుంచి ఇప్పటివరకు ఆరోగ్యంగానే ఉన్న తమ్మినేని సోమవారం అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు, పార్టీ శ్రేణులు కలవరపడ్డారు. ఈనేపథ్యంలో సీపీఎం రాష్ట్ర కమిటీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. తమ్మినేని గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారని, ఆయన ఆరోగ్యం గురించి ఆందోళన అవసరం లేదని, పార్టీ నాయకులు, సానుభూతిపరులు ఆసుపత్రి వద్దకు రావొద్దని, వైద్యులకు సహకరించాలని కోరారు. అయితే తమ్మినేని గుండె, మూత్రపిండ, శ్వాస సంబంధ సమస్యలతో బాధపడుతున్నారని, ఊపిరితిత్తుల్లో నీరు చేరిందని వచ్చిన వార్తలతో సీపీఎం శ్రేణులు, ఉమ్మడిజిల్లా వాసులు ఆందోళన చెందుతున్నారు.

వైజ్ఞానిక ఆవిష్కరణలకు పిలుపు

విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు ఎస్‌సీఈఆర్టీ సదస్సులు

ఈ ఏడాది అంశం సైన్స్ విద్య- రైజింగ్ భారత్

ఖమ్మం ఖానాపురం, జనవరి 16: మానవ జీవనంలో సైన్స్‌కు ప్రాముఖ్యత ఎంతో ఉంది. నిత్యం మన చుట్టూ ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు దోహదపడుతోంది. దీనికి ముగింపు లేదు, ఉండకూడదు. నిరంతరం సృజనాత్మకతతో కూడిన కొత్త ఆవిష్కరణలు చేయడం తప్పనిసరి. దీన్ని పాఠశాల నుంచి బలోపేతం చేయడానికి రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి(ఎస్‌సీఈఆర్టీ) కృషి చేస్తూ ఏటా సదస్సులు నిర్వహిస్తోంది.

పాఠశాల స్థాయిలోనే బలోపేతం

వచ్చే తరంలో సృజనాత్మకతకు బీజం వేయాలంటే పాఠశాల స్థాయిలోనే బలోపేతం చేయాలి. తమ తమ పరిధిలోని సమస్యలకు వ్యయం, కాలం, శ్రమ తగ్గించే ఆలోచన చేస్తే చాలు.. అదే సమాజానికి ఉపయోగపడుతుంది. అలాంటి ఆలోచనలు పాఠశాల స్థాయిలో.. అదీ బోధనతోనే ప్రారంభమైతే విద్యార్థుల్లో సృజనాత్మకతకు దోహద చేస్తుందనేది ప్రధాన ఉద్దేశం. ఇందులో భాగంగా పాఠశాల స్థాయిలో కొత్త విధానాలతో విద్యార్థులకు సైన్సు బోధన చేయడం, ఉపాధ్యాయుల్లో వృత్తి నైపుణ్యాలను పెంచడం ఎలా అనే దానిపై రాష్ట్రస్థాయిలో సదస్సు నిర్వహించనున్నారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా సైన్సు బోధించే ఉపాధ్యాయులు, అధ్యాపకుల నుంచి పరిశోధన పత్రాలను ఆహ్వానిస్తోంది.

ఈ ఏడాది అంశం : 'సైన్స్ విద్య - రైజింగ్ భారత్'

ఉప అంశాలు : 1. పాఠశాల విద్యలో ప్రయోగాల పెరుగుదల ప్రభావం. 2. సైన్సు బోధనలో సృజనాత్మక ఆవిష్కరణ, 3. బయో డైవర్సిటీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సు విద్యను ప్రోత్సహించడం, పర్యావరణ అవగాహన.4. పాఠశాలను ఆవిష్కరణల కేంద్రంగా మార్చడం.

నిబంధనలు ఇలా..

పరిశోధనా పత్రాలను ఆంగ్లం, తెలుగు, ఉర్దూలో పంపవచ్చు. సూచించిన అంశాన్ని శీర్షిక, లక్ష్యాలను వెయ్యి పదాలకు(4పేజీలకు) మించకూడదు. పేరు, చిరునామా, తదితర వివరాలతో మెయిల్ కి ఫిబ్రవరి 2వ తేదీలోగా పంపాల్సి ఉంటుంది. లేదా ఎస్సీఈఆర్టీ కార్యాలయం పేరుతో పోస్టు ద్వారా కూడా పంపొచ్చు. పంపిన పత్రాలను పరిశీలించి, ఎంపికైన వారికి జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 24న రాష్ట్ర సదస్సులో పాల్గొనే అవకాశం కల్పిస్తారు.



గోశాలను సందర్శించిన ఎన్నారైలు

ఖమ్మం ఖానాపురంహవేలి జనవరి 16: ఖమ్మం నగరంలోని గోశాలను ఎన్నారై మిత్రబృందం సందర్శించింది.ఈ కార్యక్రమంలో పందిరి శ్రీనివాసరావు, ఆయన మిత్ర బృందం (ప్రవాస భారతీయ వాసవీ సంఘం) ఎన్నారై వాసవీ సేవా అసోసియేషన్ యూ ఎస్‌ఏ. దేవకి వాసుదేవరావు ద్వారా గోశాల నిర్వాహకులు ఆరుట్ల శ్రీనివాసాచార్యులకు రూ.లక్ష విరాళంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎన్నారైలు గోశాలలో పనిచేస్తున్న వారికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ సంఘం 106ఏ గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణ, కోశాధికారి మాశెట్టి వరప్రసాద్, ఆఫీసర్లు కొదుమూరి జగన్నాథం, రాయల బసవేశ్వర రావు, కొత్తూరు రమేష్, కొదుమూరు శ్రీనివాసరావు, కొదుమూరు మోహన్ రావు, తేలుకుంట్ల ధనుంజయ్ పాల్గొన్నారు.



గోశాలలో ఎన్నారై మిత్ర బృందం

ప్రమాదకరం.. కూలీల ప్రయాణం

కూసుమంచి, జనవరి 16: బతుకుదెరువు కోసం వ్యవసాయ కూలీలు సాగించే ప్రయాణం ప్రమాదకరంగా ఉంటోంది. ఆటోల్లో, ఇతర వాహనాల్లో కూలీలు పరిమితికిమించి కూలీలు ప్రయాణాలు చేస్తుండటం కూసుమంచి మండలంలో నిత్యకృత్యంగా మారింది. కూలీ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తున్న కూలీలు ఆటో టాప్ పైకెక్కి అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణిస్తున్నారు. ఆటో వెనుక డోర్‌పై కూర్చుని పనులకు వెళ్తున్నారు. ఆటోల యజమానులు కాసులకు కక్కుర్తిపడి ఏడుగురు ప్రయాణించాల్సిన వాహనంలో 25 మందికిపైగా ఎక్కిస్తున్నారు. అదే లగేజీ తరలించే వాహనాల్లో 40మందికి పైగా కూలీలను తరలిస్తున్నారు. ప్రస్తుతం ఈప్రాంతంలో మిరప కోతలు, వరి నాట్లు, పత్తితీత పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈక్రమంలో కూలీల కొరత ఉంది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆటో యజమానులు పరిమితికి మించి కూలీలను ఎక్కిస్తున్నారు. గతంలో కూలీలు ప్రయాణి స్తున్న ఆటోలు బోల్తాపడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు కోకొల్లలు. జిల్లా రవాణాశాఖ అధికారులు దృష్టి సారిస్తే ఇలాంటి పరిమితికి మించి ఆటో డ్రైవర్లు సాగించే ప్రయాణాలను అరికట్టవచ్చని ఇక్కడి స్థానికులు అంటున్నారు.







కూసుమంచి సెంటర్, పెరిక సింగారంలో పరిమితికి మించి కూలీలను తీసుకెళ్తున్న ఆటో డ్రైవర్లు

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లాలి

వికసిత్ భారత్‌లో కేంద్ర మంత్రి బీఎల్ వర్మ .. నేలకొండపల్లి, రఘునాథపాలెంలో పర్యటన

రఘునాథపాలెం/ నేలకొండపల్లి, జనవరి 16: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభి వృద్ధి కార్యక్ర మాలు అర్హత కలిగిన లబ్ధిదారులకు నూరుశాతం అందేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర మంత్రి బీఎల్ వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన నేలకొండపల్లి, రఘునాథపాలెం మండ లాల్లో పర్యటించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాల్లో నిర్వహించినే సమావేశాల్లో ఆయన మా ట్లాడారు. విద్యా, వైద్యం, పోషకాహారంతో పాటుగా కేంద్ర ప్రభుత్వం రుణాలను అందిస్తోం దన్నారు. పలు కేంద్ర ప్రభుత్వ పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా ఉజ్వల పథకం ద్వారా లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ గుత్తా రవి, జిల్లా వైద్యాధికారి మాలతి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, అనంతు ఉపేందర్ గౌడ్, కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, మన్నె కృష్ణారావు, పాగర్తి సుధాకర్, కోటి హనుమంతరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, నాగాచారి పాల్గొన్నారు.



చిమ్మపుడిలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బీఎల్ వర్మ



20న నవోదయ ప్రవేశపరీక్ష

ఉమ్మడి ఖమ్మంజిల్లాలో 19 పరీక్ష కేంద్రాలు

ఏర్పాట్లు పూర్తి: ప్రిన్సిపాల్ శ్రీనివాసులు

కూసుమంచి, జనవరి 16: ఖమ్మం జిల్లా పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరోతరగతిలో ప్రవేశపరీక్ష ఈనెల 20న ఆదివారం జరుగనుంది. ఈమేరకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు వెల్లడించారు. పరీక్షకు సంబంధించి వివరాలు వెల్లడించారు. 2024-25 సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశానికి పరీక్ష నిర్వహించనున్నారు. ఈఇందుకుగాను 3140 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా 19 పరీక్షాకేంద్రాలు ఏర్పాటుచేశారు. ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ఈసందర్భంగా విద్యారులకు పలు సూచనలు చేశారు.

- ప్రవేశ పరీక్ష రాసే అభ్యర్థులు తమ వ్యక్తిగత ఆధార్ కార్డు లేదా నివాస ధృవీకరణపత్రం లేదా నివాస ధృవీకరణపత్రంతో పాటు పరీక్షప్యాడ్, బ్లూపెన్ లేదా బ్లాక్‌పెన్ వెంట తెచ్చుకోవాలి
- అభ్యర్థులు పరీక్షాకేంద్రానికి ఉదయం10:30 గంటలకల్లా చేరుకోవాలి
- పరీక్షాకేంద్రానికి క్యాలికిలేటర్ డిజిటల్ వాచ్, ఇతర ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకరాకూడదు.
- ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డులు నవోదయ వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలి
- అత్యవసర పరిస్థితుల్లో 7702157196, 9848402281 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

మూడు క్వింటాళ్ల

రేషన్ బియ్యం పట్టివేత

సత్తుపల్లిరూరల్, జనవరి16: అక్రమంగా ఆటోలో తరలిస్తున్న పీడీఎస్ రేషన్ బియ్యా న్ని పోలీసులు పట్టుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. సత్తుపల్లి పో లీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి మునిసిపాలిటీలోని అయ్యగారిపేట సమీపంలో ఆటోలో అక్రమంగా తరలుతున్న 3క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు పట్టుకున్నారు. ఆటో, రేషన్ బియ్యాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలిం చి కేసు నమోదుచేసిన అనంతరం సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

ధాన్యం అమ్మి నెల.. పైసలు రాక విలవిల

- వానాకాలం సీజన్ ధాన్యం కొన్న ప్రైవేట్ వ్యాపారులు
- వారంపదిరోజుల్లో పైసలు ఇస్తామని అప్పట్లో హామీ
- ఇప్పటి వరకూ పైసా ఇవ్వని వైనం .. ఇబ్బందిపడుతున్న అన్నదాతలు



వైరా మార్కెట్‌యార్డులోని డీసీఎంఎస్ కేంద్రంలో కాంటా వేసి ఉన్న ధాన్యం బస్తాలు

వైరా, జనవరి 16: వానాకాలం వ్యవసాయ సీజన్‌కు సబంధించి తాము విక్రయించిన ధాన్యానికి ప్రైవేట్ వ్యాపారులు(దళారులు)సకాలంలో డబ్బు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వారంపదిరోజుల్లోనే డబ్బు చెల్లిస్తామని నమ్మబలికిన దళారులు నెలరోజులు కావస్తున్నా ఇంతవరకు ధాన్యం సొమ్ములు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. గత ఏడాది వానాకాలం వ్యవసాయ సీజన్ మొత్తం రైతులలు వర్షాభావం, చీడపీడలు, తుఫాన్ వరదలతో తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. తీవ్ర వర్షాభావం వల్ల ఎన్నెస్పీ ఆయకట్టులో పంటల సాగు తగ్గడంతో వైరా రిజర్వాయర్ ఆయకట్టులో అలాగే ఇతర నీటి వనరుల కింద 20వేల ఎకరాలకు పైగా వరిసాగు చేశారు. దాంతో ప్రైవేట్ వ్యాపారులు ధాన్యం కొనుగోళ్లకు ఎగబడ్డారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో కంటే ప్రైవేట్ వ్యాపారులే(దళారులు) బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధర చెల్లిస్తామని నమ్మబలకడంతో రైతులు వెనుకాముందు ఆలోచించకుండా వారికే ధాన్యాన్ని విక్రయించారు. డిసెం బరు రెండోవారం నుంచి ధాన్యం నూర్పిళ్లు మొదలయ్యాయి. యంత్రాల ద్వారా కోసిన ధాన్యాన్ని అక్కడికక్కడే దళారులకు రైతులు విక్రయించారు.

మొదట ఎక్కువ ధర చెల్లించారు

కొనుగోలు కేంద్రాల్లో క్వింటా ఒక్కంటికి ఏ-గ్రేడ్ రూ. 2203, బీ-గ్రేడ్ రకం రూ.2183 మాత్రమే ఉంది. దళారులు మాత్రం ధాన్యం కోతలు ప్రారంభంలో రైతులకు దళారులు ఎక్కువ రేటు చెల్లించారు. లావు రకానికి చెందిన 1061 ధాన్యం 75కిలోల బస్తాకు మొదట రూ.1450 చెల్లించిన దళారులు తర్వాత ఆధరను రూ.1350కు తగ్గించారు. అలాగే స న్నరకానికి చెందిన 1262 ధాన్యానికి 75 కిలోల బస్తా ఒక్కంటికి మొ దట రూ.1600 ఇ చ్చిన దళారులు రైతు ల చేతికి ఎక్కువ ధాన్యం వచ్చే సమయంలో ఆ ధరను రూ.1530కి తగ్గించారు. రై తుల వద్ద ధాన్యం అయి పోయిన వెంటనే మళ్లీ ధరలను పెం చారు. తమకు విక్రయించిన ధాన్యానికి వారం పదిరోజుల్లోనే డబ్బు చెల్లింపులు చేస్తామని వాయిదాలు పెట్టిన దళారులు నెలరోజులైనా ఇంకా డ బ్బులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు. ఇక్కడ కొనుగోలు చేసిన ధాన్యాన్ని దళా రులు ఏపీలోని వివిధ ప్రాంతాల్లోని మిల్లులకు తరలించారు. ఆ మిల్లుల యజ మానులు తాము సరఫరా చేసిన ధాన్యానికి డబ్బులు ఇవ్వకుండా పెండింగ్ పెడుతు న్నారని సాకు చూపుతూ దళారులు రైతులకు కూడా నెలరోజులవుతున్నా డబ్బులు ఇవ్వడం లేదు. రైతులు దళారుల చుట్టూ తిరుగుతుంటే వరికోత యంత్రాలు ఇతర ఖర్చులకు మాత్రం డబ్బు సర్దుబాటు చేస్తున్నారు తప్ప పూర్తిస్థాయిలో చెల్లింపులు చేయటం లేదు.



ప్రైవేట్ వ్యాపారులు ఎగుమతి చేస్తున్న ధాన్యం బస్తాలు

గత ఏడాది నెల లోపే..

గత ఏడాది ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని సరఫరా చేసి నెలరోజుల లోపే సొమ్ములు తీసుకున్నారు. ఇప్పుడు కొనుగోలు కేంద్రాల్లో 70శాతానికిపైగా రైతులకు డబ్బులు చెల్లించారు. ఈ కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఉదాహ రణకు గత వానాకాలం సీజన్లో గరికపాడు సొసైటీల్లో 80వేల క్వింటాళ్ల ధాన్యాన్ని విక్రయించిన రైతులు ఈ ఏడాది కేవలం 26వేల క్వింటాళ్ల ధాన్యాన్ని మాత్రమే విక్రయించారు. మిగిలిన ధాన్యం మొత్తాన్ని ప్రైవేట్ దళారులకే విక్రయించారు. మిగిలిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కూడా ఇంచుమించు ఇదే పరిస్థితి నెలకొని ఉంది. రైతులను నమ్మించి భారీగా ధాన్యం కొనుగోలు చేసిన దళారులు ఎలాంటి జాప్యం లేకుండా డబ్బులు చెల్లించాలని కోరుతున్నారు.

రహదారులు రక్తసిక్తం

ఇరు జిల్లాల్లో వేర్వేరు చోట్ల ప్రమాదాలు

బాలుడు, వ్యక్తి దుర్మరణం

టేకులపల్లి, జనవరి 16: రహదారులు రక్తసిక్తమయ్యా యి. ఇరు జిల్లాల్లో వేర్వేరు చోట్ల సోమ, మంగళ వారాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఓ బాలుడు, ఓ వ్యక్తి దుర్మ రణం చెందారు. ఏడుగురు గాయపడ్డారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారుష్(ఫైల్)

రోడ్డు ప్రమాదంలో బాలుడు

రోడ్డు ప్రమాదంలో బాలుడు (7) మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని లాక్యాతండాలో సోమవారం జరిగింది. రోడ్డుపక్కన ఆటలాడుకొంటున్న బాలుడు ఇస్లావత్ వారుష్(7)ను ట్రాలీ వాహ నం ఢీకొట్టడంతో మృతి చెందాడు. బోడు ఎస్సై రంజిత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా యనమలకుదురుకు చెందిన రైల్వే ఉద్యోగి ఇస్లావత్ మధునాయక్ భార్య స్వరూప ఇద్దరు పిల్లలతో కలిసి సంక్రాంతి పండుగకు రెండు రోజుల క్రితం అత్తవారింటికి లాక్యాతండాకు వచ్చారు. టేకులపలల్లి-బోడు రహదారిపై లాక్యాతం డాలో సోమవారం సాయంత్రం పండుగ రోజున మధునాయక్ కుమారులు ఇ ద్దరు రోడ్డు పక్కన ఆడుకొంటున్నారు. అదే సమయంలో అతివేగంగా బోడువైపు నుంచి వస్తున్న ట్రాలీ వాహనం మధునాయక్ పెద్ద కుమారుడు వారుష్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వారుష్‌కు తీవ్రగాయాలు కావడంతో వెంటనే కొత్తగూడెం ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మంగళవారం మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు బోడు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రంజిత్‌కుమార్ తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి ..

ఖమ్మం క్రైం, జనవరి 16: ఖమ్మం నగరంలోని శ్రీరాంనగర్ రోడ్ నెంబర్ 10 లో నివాసం ఉంటున్న చల్లా వెంకటేశ్వర్లు(34) ద్విచక్రవాహనం ఢీకొని మృతి చెందాడు. వెంకటేశ్వర్లు తన స్నేహితుడు బట్టకోయ జాన్ నగరంలోని శ్రీరాంనగర్‌లో ద్విచక్రవాహనంపై కూర్చొని ఉన్నాడు. సోమవారం సాయంత్రం ఖమ్మం వైపు వస్తున్న ఓ ద్విచక్ర వాహనదారుడు అతి వేగంగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు మృతి చెందాడు. ఈ విషయంపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి విచారణ చేసినట్లు అర్బన్ పోలీసులు తెలిపారు.

పంటకాల్వలో పల్టీకొట్టిన కారు

వైరా, జనవరి 16: మండలంలోని విప్పలమడకలో సో మవారం రాత్రి ఒక కారు అదుపుతప్పి రిజర్వాయర్ ఎడ మకాల్వ లింగన్నపాలెం బ్రాంచ్ కెనాల్‌లో పల్టీకొట్టింది. తృటిలో పెనుప్రమాదం తప్పింది. కారులో ఉన్న నలుగురు స్వల్పగాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించిన కోడిపందాలకు హాజరైన ఖమ్మానికి చెందిన నలుగురు యువకులు సోమవారం రాత్రి తిరుగుప్రయాణంలో కారులో వెళ్తుండగా విప్పలమడక వద్ద కారు అదుపుతప్పి పంటకాల్వలో పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురికి స్వల్పగాయాల య్యాయి. వెంటనే స్థానికులు కారులోని వ్యక్తులను బయటకు తీసి రక్షించారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

దుమ్ముగూడెం జనవరి 16 :నరసాపురం వద్ద ఆర్అండ్ బీ ప్రధాన రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వైద్యసిబ్బంది ఒకరితోపాటు ఒక యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. చర్ల మండలం సత్యనారాయణపురం పీహెచ్‌సీలో విధులు నిర్వర్తిస్తున్న వైద్యసిబ్బంది తన స్కూటీపై వెళ్తోండగా, తూరుబాకకు చెందిన యువకుడు తన ద్విచక్రవాహనంతో ఢీకొట్టాడు. దీంతో వైద్యసిబ్బంది చేయివిరగ్గా, యువకుడు నితీష్ సైతం గాయపడ్డాడు. గాయపడ్డ ఇరువురినీ వైద్యచికిత్సల కోసం భద్రాచలం తరలించారు.

మరో ప్రమాదంలో యువకుడికి..

పెనుబల్లి, జనవరి 16: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని కుప్పెనకుంట్లలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పెనుబల్లి గ్రామానికి చెందిన చల్లా కుటుంబరావు ద్విచక్రవాహనంపై తిరువూరు నుంచి స్వగ్రామానికి వస్తుండగా కుప్పెనకుంట్ల వద్ద అదుపుతప్పి కిందపడగా తలకు తీవ్రగాయాలయ్యాయి. అతడ్ని పెనుబల్లి ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. వీఎంబంజర్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

అమెరికాలో ఘనంగా ఆట బాలోత్సవం

భద్రాచలం, జనవరి 16: అమెరికాలో ఆట బాలోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బెక్కంటి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్ట్, అవార్డీ టీచర్స్ అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో అమెరికాలోని మిచిగాన్ రాష్ట్రం ఫామింగ్ టన్ సిటీలోని భక్త హనుమాన్ ప్రాంగణంలోని శివాలయం వద్ద సోమవారం ఆట బాలోత్సవం నిర్వహించారు. ఈ ఆట బాలోత్సవానికి వేలాదిమంది పిల్లలు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ ఆట బాలోత్సవాన్ని ఉద్దేశించి ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ సుబ్బి, బోర్డు డైరెక్టర్ వెంకట్, ఆట వ్యవస్థాపక అధ్యక్షుడు బెక్కంటి శ్రీనివాసరావు, ఆట అమెరికా కో-ఆర్డినేటర్ సీతారాం సౌజన్య, బెక్కంటి శ్రీనివాస్ చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి ఉషారాణి మాట్లాడుతూ బాలోత్సవం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వందలాది దేవాలయ ట్రస్ట్ బోర్డు కమిటీ సభ్యులు, ఆట సభ్యులు పాల్గొన్నారు.

బాత్‌రూంలో పడి మహిళ మృతి

గుండాల, జనవరి 16: బాత్‌రూంలో కాలుజారి పడి మహిళ మృతి చెందింది. ఈ సంఘటన సోమవారం గుండాల మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని జగ్గాయిగూడెం గ్రామానికి చెందిన ఈసం భద్రమ్మ(50) సోమవారం సాయంత్రం మూత్రవిసర్జన కోసం బాత్‌రూంకి వెళ్లి కాలు జారి పడింది. ఎంతకి రాకపోవడంతో కుటుంబ సభ్యులు డోర్ పగలగొట్టి చూడగా ఆమే కింద పడిపోయి ఉంది. తలకు బలమైన గాయం అవ్వడంతో మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.. గుండాల ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముష్టికుంట్లలో ఆలిండియా బాల్ బ్యాడ్మింటన్ టోర్నీ

ఖమ్మం స్పోర్ట్స్, జనవరి 16: ఖమ్మం జిల్లా సరిహద్దు ఎన్టీఆర్ జిల్లాలోని తిరువూరు మండలం ముష్టికుంట్లలో ఈ నెల 18 నుంచి 20 వ తేదీ వరకు ఆలిండియా ఆల్ సీనియర్స్ ఇన్విటేషన్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. లీగ్ కం సూపర్ లీగ్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రూ. 40వేలు ప్రథమ, రూ.30వేలు ద్వితీయ, రూ. 20వేలు తృతీయ, రూ. 15వేలు నాల్గవ బహుమతి అందించనున్నట్లు వారు తెలిపారు. వాటతోపాటుగా క్వార్టర్ ఫైనల్స్‌లో ఓటమి చెందిన టీంకు రూ. 2వేలు ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రతీ టీం డ్రెస్ కోడ్ పాటించడంతోపాటుగా 8మంది క్రీడాకారులు, ఒక కోచ్, ఓ మేనేజర్ ఉండాలని తెలిపారు. బీబీఎఫ్ఐ రూల్స్ ప్రకారం టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంట్రీలకు సంబంధించిన వివరాలకోసం 9505588575, 7981254517, 9866159901 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఇన్విటేషన్ ఇచ్చిన టీంలు బుధవారం సాయంత్రంలోగా కమిటీ వారికి రిపోర్టు చేయాలని వారు సూచించారు.

దివ్యాంగులకు కృత్రిమ పాదాలు, బూట్ల పంపిణీ

ఖమ్మం ఖానాపురంహవేలి జనవరి 16: రోటరీ క్లబ్ ఖమ్మం ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని రోటరీ లింబ్ సెంటర్ ద్వారా ఉచితంగా వందమంది దివాంగులకు కృత్రిమ పాదాలతో పాటు బూట్లను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమెరికా టెక్సస్ రాష్ట్రంలో గల ఎన్ఆర్ఐ వాసవీ అసోసియేషన్ సేవా సంస్థ బాధ్యులు 4లక్షల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. పందిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పదిమంది బృందం అమెరికా నుంచి వచ్చి రోటరీ సేవలు కొనియాడారు. వీరితో పాటు దేవకి వాసుదేవరావు జియర్ ట్రస్ట్ సభియా ముఖ్యఅ తిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ అమె రికాలో స్థిరపడిన మన దేశాన్ని మర్చిపోకుండా అనేకసేవా కార్యక్రమాలు చేస్తున్న ఎన్నారై మిత్రబృందం వారిని కొనియాడారు. ఇచ్చిన ప్రతి పాదాన్ని జాగ్రత్తగా వా డుకోవాలని సూచించారు . రోటరీ ట్రస్ట్ ఛైర్మన్ మాజీ గవర్నర్ మల్లాది వాసుదేవ్ రో టరీసేవలను వివరించారు. ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్‌సేవ సంస్థ వారు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. అనంతరం అతిథులందరినీ రోటరీ క్లబ్ సభ్యులం దరూ కలిసి సన్మానించి పూల మొక్కలను అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు టీ.వెంకటరెడ్డి, ట్రస్ట్ వైస్ ఛైర్మన్ కాళ్ళ పాపారావు, కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు, కో ఆర్గనైజర్ పసుమర్తి రంగారావు , పి ముత్తయ్య , ఎం.భిక్షమయ్య, డి. ధర్మారావు, ఐ.రామకృష్ణ, పి నాగేశ్వర రావు, రవీంద్ర పాల్గొన్నారు .

ఇన్‌చార్జ్ డీటీవోగా గౌస్‌పాషా

ఖమ్మం సంక్షేమ విభాగం, జనవరి 16: జిల్లా ఇన్‌చార్జ్ రవాణాశాఖ అధికారిగా మహ్మద్ గౌస్‌పాషా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. 3.1.2019న ఖమ్మంలో ఎంవీఐగా జిల్లాకు వచ్చిన మహ్మద్ గౌస్‌పాషా తర్వాత 31.5.2019 డిప్యూటేషన్‌పై కరీంనగర్‌కు ఎంవీఐగా వెళ్లారు. కాగా ఇప్పటి వరకు జిల్లా ఇన్‌చార్జ్ రవాణాశాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన తోట కిషన్‌రావు ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి చెక్‌పోస్టులో బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోని ఎంవీఐలు వరప్రసాద్, శంకర్‌నాయక్, వెంకట పుల్లయ్య, జిల్లా రవాణాశాఖ కార్యాలయం ఏవో జాహిద్‌ఆలీ, రాజశేఖర్, పాషా, వంశీ, సంతోష్, రవీందర్‌రెడ్డి, రత్నంరాజు, విజయలక్ష్మీ, పాషా, సునీల్ పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.



డీటీవోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఖమ్మం ఎంవీఐ

కోడిపందాలు, పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

సత్తుపల్లిరూరల్, జనవరి 16: అనుమతులు లేకుండా కోడిపందేలు ఆడుతున్న వ్యక్తు లను అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటన సత్తుప ల్లి మండలంలో సోమవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తా ళ్లమడలోని ఓ రైస్ మిల్ వెనుక కాల్వవొడ్డు సమీపంలో కోడిపందెం స్థావరంపై విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 16ద్విచక్ర వాహనాలు, రూ.20వేల నగదు స్వాధీనం చేసుకుని 8మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ మోహనబాబు తెలిపారు.

కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి

పెనుబల్లి, జనవరి 16: మండాలపాడు గ్రామశివారులో కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరాలపై వీఎంబంజర్ ఎస్ఐ సూరజ్ తమ సిబ్బందితో మంగళవారం దాడి చేశారు. కోడిపందాలు ఆడుతున్నారనే సమాచారం మేరకు ఎస్ఐ తమ సిబ్బందితో దాడిచేయగా ముగ్గురు వ్యక్తులు, రూ.1500నగదు, రెండు కోళ్లు, రెండు మోటారుసైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మరికొందరు పరారు కాగా గాలింపు చర్యలు చేపట్టామని ఎస్ఐ తెలిపారు.

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి..

పాల్వంచ, జనవరి 16 : పాల్వంచ మండలం కేశవాపురం గ్రామ శివారులోని పేకాట స్థావరంపై జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు సోమవారం దాడి చేశారు. పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. రెండు ద్విచక్రవాహనాలను, 11 సెల్‌ఫోన్లను, రూ.36వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో ఒకరు కేటీపీఎస్ ఉద్యోగి ఉండటం గమనార్హం.

ఐఎస్‌ఎల్ లీగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

పాల్వంచ రూరల్, జనవరి 16: ఐఎస్ఎల్ లీగ్‌కు ఎంపికైన క్రీడాకారులు ఈ ఐఎస్ఎల్ లీగ్ టోర్నమెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ ఏటీడీవో నరసింహారావు పేర్కొన్నారు. ఐఎస్ఎల్ లీగ్‌కు వెళ్తున్న క్రీడాకారుల బస్సును మంగళవారం కిన్నెరసానిలో ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఐఎస్ఎల్ లీగ్(ఇంటర్ సొసైటీ లీగ్)కు ఎంపికైన క్రీడాకారులకు కిన్నెరసానిలో ఈ నెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకూ శిక్షణా శిబిరం నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని 220 మంది అండర్ 14, అండర్ 19 క్రీడాకారులు ఈ శిక్షణా శిబిరంలో శిక్షణ తీసుకున్నారు. వాలీబాల్ కబడ్డీ, ఖో ఖో, ఆర్చరీ, అథ్లెటిక్స్, చెస్, టెన్నికాయిట్, క్యారమ్స్ క్రీడలకు బాల బాలికలకు శిక్షణాతరగతులు నిర్వహించారు. ఈ నెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ ఉట్నూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఐఎస్ఎల్ లీగ్ టోర్నమెంట్‌కు ఐటీడీఏ పరిధిలోని 220 మంది బాలబాలికలు ఈ క్రీడలలో పాల్గొననున్నారు. క్రీడాకారులతో పాటు ఐటీడీఏ క్రీడల అధికారి బొల్లి గోపాలరావు, కోచింగ్ క్యాంపు ఇంఛార్జి కొమరం వెంకటనారాయణ, ఏఎస్‌వో నాగేశ్వరరావు, పి రాంబాబు, బాల సుబ్రహ్మణ్యం, పీడీలు మెతీలాల్, రామారావు, పీఈటీలు బాపనమ్మ, పార్వతి, సతీష్, మారప్ప, వాసు ఉన్నారు.



ఉట్నూర్‌కు బయలుదేరుతున్న ఐఎస్ఎల్ లీగ్ క్రీడాకారుల బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఏటీడీవో నరసింహారావు



ఎర్రుపాలెంలో ఆంధ్రజ్యోతి గాలిపటం

పరమ పవిత్రం..
మకర జ్యోతి దర్శనం

» అయ్యప్ప ఆలయాల్లో మారుమోగిన దైవ నామ స్మరణ

ఖమ్మం ఖానాపురంహవేలి/ వైరా, జనవరి 16: ఖమ్మం నగరంలోని శ్రీనివాసనగర్‌లోని శ్రీ శాస్త్రా దేవస్థానం , వైరాలోని శ్రీహరిహరసుత అయ్యప్ప ఆలయాలు.. దేవదేవుడైన అయ్యప్ప నామ స్మరణతో మారుమోగాయి. రెండు ఆలయాల్లో సోమవారం సాయంత్ర ఆలయంలో మకర జ్యోతి రూపంలో అయ్యప్ప స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. మకర జ్యోతి దర్శనం కొరకు భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మంలోఆలయ ప్రధాన పూజారి నారాయణా నంభూద్రి ఆధ్వర్యంలో మకర జ్యోతిని వెలిగించి భక్తులు దర్శనం కల్పించారు.







అశ్వారావుపేటలో సంక్రాంతి ముగ్గు

పట్టభద్రుడా మేలుకో

» ఫిబ్రవరి 6 వరకు ఓటుహక్కు నమోదుకు అవకాశం

» ప్రతీ ఓటరు విధిగా నిబంధనలు పాటించాల్సిందే

» పాత ఓటర్లూ దరఖాస్తు చేయాల్సిందే..

ఖమ్మం కలెక్టరేట్, జనవరి 16: ఫిబ్రవరి 6 వరకు జిల్లాలోని పట్టభద్రుల ఓటుహక్కు నమోదుకు భారత ఎన్నికల సంఘం అవకాశాన్ని కల్పించింది. జిల్లాలో ఇప్పటి వరకు 85,051 మంది ఓటర్లుగా నమోదయి గత ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి(ఖమ్మం, వరంగల్, నల్లగొండ) త్వరలో ఎన్నికలను నిర్వహించడానికి సన్నాహాలుచేస్తుంది. ఈ నేపథ్యంలో ఓటర్ల నమోదుకు షెడ్యూల్‌ను ప్రకటించింది.



నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్సీ ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు ఇలా ఉన్నాయి

నియోజకవర్గం	కేంద్రాలు	పురుషులు	స్త్రీలు	థర్డ్‌జెండర్	మొత్తం
మధిర	11	8,449	3,765	3	12,217
వైరా	9	6,709	3,080	3	9,792
పాలేరు	12	8,409	3,969	0	12,378
ఖమ్మం	53	19,604	14,381	0	33,985
సత్తుపల్లి	20	10,009	4,791	5	14,805
మొత్తం	105	52,780	29,986	11	83,177
	ఇల్లెందు నియోజకవర్గంలోని ఒక మండలం				
కామేపల్లి	2	1,335	539	0	1,874
మొత్తం	107	54,515	30,525	11	85,051

పట్టభద్రులుగా నమోదవ్వాలంటే..!

ఆన్‌లైన్‌లో జాబితాలో ఓటుహక్కు ఉందోలేదో చూసుకోవాలంటే ceotelangana.nic.in వెబ్‌సైట్‌ను లాగిన్ అయి సెర్చ్‌బై నేమ్ ఆప్షన్‌ను లాగిన్ అవ్వాలి. అక్కడ పేరు, నియోజకవర్గాన్ని ఎంటర్ చేస్తే జాబితాలో పేరు తెలుస్తుంది. 2007-08లో ఆఫ్‌లైన్‌లో ఓటు హక్కు కల్పించడంతో జాబితాలో ఓటరు ఫొటోలు నమోదు కాలేదు. కానీ ఎన్నికల సంఘం ఈ సారి జాబితాలో పేరుతో పాటు ఫొటోను తప్పని సరి చేసింది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సంఘం ఓటర్లు తమ ఫొటోలను ఆన్‌లైన్ చేసుకునేందుకు ఫిబ్రవరి 6 వరకు అవకాశాన్ని కల్పించింది. ప్రస్తుతం జాబితాలో ఓటు హక్కు ఉన్నప్పటికీ తిరిగి కొత్తగా ఓటు హక్కు కోసం అందరూ నమోదు చేసుకోవాల్సిందే. పట్టభద్రులు విధిగా తమ ఫొటో గుర్తింపు కార్డు జిరాక్స్, పాస్‌పోర్టుసైజు ఫొటోను తహసీల్దారు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో అందిస్తే అక్కడి సిబ్బంది ఫొటోను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు.

షెడ్యూల్ ఇలా :

ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరెడ్డి రాజీనామాతో ఖాళీ ఏర్పడ్డ వరంగల్- ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక చేపట్టాల్సి ఉంది. ఎన్నికల నిర్వహణకు తాజాగా ఎలక్టోరోల్ తయారీకి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షెడ్యూల్ విడుదల చేశారు. ఈ షెడ్యూల్ ప్రకారం డిసెంబరు 30, పబ్లిక్ నోటీస్ జారీ కాగా ఫిబ్రవరి 6 వరకు ఫారం 18 ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. ఫిబ్రవరి 24 డ్రాఫ్ట్ ఎలక్టోరోల్ ప్రచురణ, ఫిబ్రవరి 24 నుంచి మార్చి 14 వరకు అభ్యంతరాల స్వీకరణ, మార్చి 29 వరకు అభ్యంతరాల పరిష్కారం ఏప్రిల్ 4న తుది జాబితాను ప్రకటించనున్నారు. అర్హత తేదీ నవంబరు 1 2023 నాటికి కనీసం 3 ఏళ్ల ముందు గ్రాడ్యుయేట్ తత్సమాన అర్హత పూర్తి చేసి ఉండాలి. ప్రస్తుతం గ్రాడ్యుయేట్ గా నమోదు అయిన వారు కొత్తగా నమోదు అయ్యే వారు అంతా తాజాగా నమోదు కావాలి. దరఖాస్తు ఫారం 18 ద్వారా మాన్యువల్‌గా www.ceotelangana.nic.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. నమోదుకు దరఖాస్తుతో పాటు గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత ధ్రువీకరణ ప్రతి గెజిటెడ్ అధికారితో అటెస్ట్ చేయించి దరఖాస్తు చేయాలి. అసెంబ్లీ నియోజకవర్గం ఎపిక్‌కార్డు జిరాక్స్‌ను జత చేయాలి.

గత పట్టభద్రుల ఓటర్లు ఇలా

గత పట్టభద్రుల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 85051 మందిలో పురుష గ్రాడ్యూయేట్లు 54,515 మంది ఉండగా మహిళలు 30,525 మంది ఉన్నారు. థర్డ్‌జెండర్లు 11 మంది ఉన్నారు. జిల్లాలో ప్రస్తుతం 85051 గా తేల్చారు. వరంగల్ జిల్లాలో 96,821 నల్గొండ జిల్లాలో 88,351 మంది ఓటర్లు ఉన్నారు.అయితే జిల్లాలో ప్రస్తుతం107 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1000 మంది చొప్పున ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకుంటూ అదనంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 85051 మందిలో పురుష గ్రాడ్యుయేట్లు 54,515 మంది ఉండగా మహిళలు 30,525 మంది ఉన్నారు. థర్డ్‌జెండర్లు 11 మంది ఉన్నారు. జిల్లాలో ప్రస్తుతం 85051 గా తేల్చారు. వరంగల్ జిల్లాలో 96,821 నల్లగొండ జిల్లాలో 88,351 మంది ఓటర్లు ఉన్నారు. అయితే జిల్లాలో ప్రస్తుతం107 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1000 మంది చొప్పున ఓటర్లు ఉండేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటూ అదనంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

కన్నులపండువగా గోదాదేవి కల్యాణం


గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఖమ్మం ఖానాపురంహవేలి, జనవరి 16: నగరంలోని స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కనుమ రోజైన మంగళవారం గోదాదేవి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీరంగనాథుడిని నిత్య పూలమాలతో పూజించి, స్వామివారికే తన జీవితాన్ని అర్పించిన మహా భక్తురాలు అయిన గోదాదేవి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు నరహరి నర్సింహాచార్యులు, శ్రీనివాసచార్యులు మంత్రోచ్చారణల మధ్య గోదాదేవి కల్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఏటా ధనుర్మాసంలో 30 రోజులపాటు సాగే ఆండాళ్ అమ్మవారి తిరుప్పావై పాశురాల పఠనం అనంతరం గోదాదేవి కల్యాణంతో ధనుర్మాస వ్రతం ముగుస్తుంది. కాగా నగరంలోని స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణన్ని ప్రతి ఏటా కనుమ రోజు నిర్వహిస్తారు. ఆలయ ఈవో జగన్‌మోహన్‌రావు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముదస్తుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

యుగపురుషుడు ఎన్టీఆర్.. రేపు 28వ వర్ధంతి

» టీడీపీ పార్లమెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్




ఖమ్మం మామిళ్లగూడెం, జనవరి 16: యుగ పురుషుడు, టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం, అన్న నందమూరి తారకరామారావు 28వ వర్ధంతిని ఈనెల 18న ఘనంగా నిర్వహించనున్నట్లు టీడీపీ పార్లమెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ మంగళవారం తెలిపారు. పార్టీ కార్యాలయంలో నందమూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు భారీ ప్రదర్శగా బైపాస్ రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్‌కు చేరుకుని అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి న తర్వాత భారీ అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎన్టీఆర్ సంగీత విభావరి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రేణులు తరలిరావాలని హరీష్ కోరారు.

21న పాల్వంచలో శ్రీరామసేన రథయాత్ర

» కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎస్పీ రోహిత్‌రాజ్

పాల్వంచ, జనవరి 16: శ్రీరామసేన ఆధ్వర్యంలో రథయాత్రను పాల్వంచలో ఈనెల 21 నిర్వహించనున్నట్లు నిర్వహకులు మంగళవారం తెలిపారు. ఈ క్రమంలోనే రథయాత్ర కరపత్రాన్ని జిల్లా భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ తన చాంబర్‌లో ఆవిష్కరించారు. శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి పాల్వంచ అల్లూరి సెంటర్, మార్కెట్ ఏరియా, రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్, బస్టాండ్ మీదుగా అయ్యప్పగుడి వరకు జరిగే రథయాత్ర సాగుతుందని తెలిపారు. విశ్వహిందూ పరిషత్, ఆర్‌ఎస్‌ఎస్, పాల్వంచలోని అన్ని ఆలయాల కమిటీల సభ్యులు, శ్రీ సీతారామ భక్తులు నిర్వహించే ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, వేణు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


రథయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్పీ రోహిత్‌రాజ్



ఏకాకిగా మేడేపల్లి

» బాహ్య ప్రపంచానికి దూరంగా గిరిజన గ్రామం

» సమస్యలపై సంవత్సరాల తరబడి పోరాటం


» కొత్త ప్రభుత్వంలోనైనా బతుకులు మారేనా

» కొత్త మేడేపల్లి గిరిజనులు దయనీయ స్థితి

ఏన్కూరు, జనవరి16: ఏన్కూరు మండలంలోని కొత్తమేడేపల్లి గొత్తికోయ గిరిజనులు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటున్నారు. మండల కేంద్రనికి కేవలం పది కి.మీ. దూరంలో కొండలు ,గుట్టల మధ్య ఉంది. విద్యా, వైద్యం రహదారి, విద్యుత్ సౌకర్యం లేక చీకటలోనే మగ్గుతున్నారు. ఈగ్రామాన్ని 18 ఏళ్ల క్రితం చత్తీ్‌స్‌గడ్‌కు చెందిన ఆదివాసీలు ఇక్కడ గ్రామాన్ని నిర్మించుకుని స్థిరనివాసం ఏర్పాటుచేసుకున్నారు. గ్రామంలో 250 మంది జనాభా ఉన్నారు. వీరికి ఆధార్, బ్యాంక్ అకౌంట్, ఓటు హక్కు ఉన్నాయి. సుమారు 110 మంది ఓటరర్లు ఉన్నారు. వీరు మేడేపల్లి గ్రామపంచాయతీలో ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. అయినా ప్రభ్వుం కనీస సౌకర్యాలు కలిపించడంలేదు. వాగులు,వంకలు చలమల నీరే తాగునీరు , రాత్రులు బుడ్డిదీపాల మధ్యనే చీకట్లో పాములు, తేళ్ల విషసర్పాల మధ్య జీవనం సాగిస్తున్నారు. వర్షాకాలంలో సరైన రహదారి సౌకర్యం లేక మండల కేంద్రానికి వెళ్లేలోపే చిన్నారులు మృతిచెందిన సంఘనలు అనేక ఉన్నాయి. విద్యావకాశాలు లేక చిన్నారులు విద్యకు దూరంగా ఉంటున్నారు. గ్రామసమస్యలపై గ్రామ తరలింపు పై అటవీశాఖ అధికారులపై ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్నారు. గ్రామాన్ని తరలించేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎదుర్కొనేందుకు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటాలు చేస్తున్నారు. అదేవిధంగా తమ కనీసమౌళిక సౌకర్యాలు కలిపించాలని గత అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించారు. అధికారులు హామి ఇవ్వడంతో ఎన్నికల్లో పాల్గొని ఓటువేశారు. సీపీఎం పార్టీ, ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమిసప్తున్నారు. ఏడాదిన్నర క్రితం ఇదే గ్రామానికిచెందిన చిన్నారి వైద్యం అందక మృతిచెందింది. చేతిలో చిల్లిగవ్వలేక ఖమ్మం నుండి బాలిక మృతదేహాన్ని బైకుపై తల్లిదండ్రులు తీసుకువచ్చినవిషాద సంఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలమైన విషయం విదితమే. ఆతర్వాత వివిధ పార్టీలకుచెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామాన్ని సందర్శించి గ్రామానికి మౌళిక సౌకర్యాలు కలిపించేందుకు కృషిచేస్తామని హామి ఇచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కూడా గ్రామాన్ని సందర్శించి గ్రామసమస్యలపై చలించిపోయారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారు.


చదువుకు దూరంగా చిన్నారులు


అధ్వానంగా అంతర్గత రోడ్డు



సమస్యలను పరిష్కరించాలి : గ్రామస్థులు గంగరాజు

మా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ పూరిగుడిసెల్లో నివసిస్తున్నాం. విద్యుత్ సౌకర్యం లేక చిమ్మ చీకటిలోనే విషసర్పాల మధ్య బిక్కు బిక్కుమంటూ జీవిస్తున్నా. అటవీ అధికారుల బెదిరింపులను ఎదుర్కొంటూ 18 ఏళ్లుగా ఇక్కడే స్థిరనివాసం ఉంటున్నాం. తమకు ప్రధానంగా రహదారి, విద్యుత్ సౌకర్యం కలిపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కొత్త ప్రభుత్వంలోనైనా మా బతుకులు మరుతాయని ఆశిస్తున్నాం.

అయోధ్య రామయ్యకు
ముత్యాల తలంబ్రాలు

» రామమందిర ప్రతిష్ఠకు భద్రాద్రి దేవస్థానం కానుక

» శ్రీరామ రథయాత్ర ప్రారంభించిన కేంద్ర మంత్రి బీఎల్ వర్మ

భద్రాచలం, జనవరి 16: అయోధ్యలో భవ్యమైన దివ్యమైన రామమందిర ప్రాణ ప్రతిష్ఠకు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం నుంచి ముత్యాల తలంబ్రాలను కానుకగా తీసుకొని శ్రీరామరథయాత్ర ప్రారంభమైంది. ఈ రథయాత్రను మంగళవారం కేంద్ర మంత్రి బీఎల్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బీఎల్ వర్మ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు రంగాకిరణ్ యాత్ర రూపకర్త ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావులు భద్రాద్రి రామయ్య మూలవరుల సన్నిధిలో రామానుజలువారి విగ్రహాన్ని, ముత్యాల తలంబ్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీతాయారు ఆలయంలోనూ పూజలు నిర్వహించారు. అనంతరం కేంద్ర మంత్రి బీఎల్ వర్మకు దేవస్థానం వైదిక సిబ్బంది వేదాశీర్వచనం ఇచ్చి స్వామివారి ప్రసాదం అందజేశారు. భద్రాద్రి రామాలయం నుంచి అయోధ్యకు శ్రీ సీతారామచంద్రస్వామి ముత్యాల తలంబ్రాల కానుకను తీసుకెళ్లే శ్రీరామ రథయాత్రను కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అయోధ్యలో ఐదు శతాబ్దాల తర్వాత శ్రీరామ మందిరం ప్రతిష్ఠ జరుగుతోందని, ఈ క్రమంలో దక్షిణ నియోజకవర్గంగా విరాజిల్లుతున్న భద్రాచల పుణ్యక్షేత్రంలో శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకోవడం పుణ్యప్రదంగా భావిస్తున్నానని తెలిపారు. భద్రాద్రి రామయ్య సన్నిధి నుంచి ముత్యాల తలంబ్రాలు అయోధ్యకు తీసుకెళ్లే కార్యక్రమాన్ని ప్రారంభించడం తన అదృష్టమన్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఏఈవోలు శ్రవణ్‌కుమార్, భవానీ రామాకృష్ణారావు, పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, నిరంజన్‌కుమార్, స్థానాచార్యులు కేఈ స్థలశాయి, బీజేపీ రాష్ట్ర నాయకుడు కుంజా ధర్మారావు, నాయకులు ఎర్రం రాజు బెహారా, ముస్కు శ్రీనివాస్ రెడ్డి, నిడదవోలు నాగబాబు, ములిశెట్టి రామ్మోహన్‌రావు, బెజ్జం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.


శ్రీరామ రథయాత్రను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి వర్మ

కూసుమంచి యువతికి
డీఆర్డీవోలో కొలువు

యువ శాస్త్రవేత్తగా ఎంపికైన నూతన కుమారి



కూసుమంచి, జనవరి 16: కృషి పట్టుదలతో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో) లో ఉద్యోగం సాధించింది ఓ యువతి. ఖమ్మంజిల్లా కూసుమంచి మండలం వాల్యాతండాకు చెందిన బాణోతు నూతన కుమారి హైదరాబాద్ కాంచన్‌బాగ్‌లోని డీ ఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్‌లో యువ శాస్త్రవేత్తగా కొలువుసాధించి పలువురి మన్ననలు పొందింది ఖమ్మం నగరంలోని కాకతీయ పీజీ కళాశాలలో సూపరిండెంట్‌గా పనిచేస్తున్న బాణోత్ శ్రీనివాస్ కూతరు నూతన కుమారి. ఈమె హైదరాబాద్‌లో ఎన్ఆర్ఐ కాలేజీలో ఇంటర్మీడియట్, ఐఐటీ-తిరుపతిలో బీటెక్ పూర్తిచేసింది. ప్రస్తుతం ఐఐటీ మద్రాస్‌లో డైరెక్ట్ పీహెచ్‌డీ చేస్తోంది. ఈక్రమంలో అఖిల భారత దేశ స్థాయిలో 13 పోస్టులు ఉండగా అందులో ఒకటి నూతన కుమారి సాధించడం విశేషం. ఈసందర్భంగా యువ శాస్త్రవేత్తగా ఉన్నత కొలువు సాధించడం పట్ల తండావాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితోనే యువశాస్త్రవేత్తగా కొలువుసాధించినట్లు ఆమె తెలిపింది. తల్లితండ్రులు శ్రీనివాస్- సుశీల ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించినట్లు ఆమె వివరించారు.



పాల పైసలు పెండింగ్

» సుమారు రూ.కోటి బకాయి


ఖమ్మం కార్పొరేషన్, జనవరి16: విజయ డెయిరీకి సంబంధించి ఖమ్మం పరిధిలో బిల్లులు పెండింగ్ పడటంతో పాలసెంటర్ల ఏజెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాడిరైతులు తమ పాలకుసంబంధించిన బిల్లుల కోసం కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రతి 15రోజులకు పాడి రైతులకు బిల్లులు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటికి 45 రోజులుగా బిల్లులు రావటంలేదు. పండుగ రోజుల్లో కూడా సొమ్ములు రాకపోవటంతో పాడి రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.

ఖమ్మం పరిధిలో 150 కేంద్రాల్లో...

ఖమ్మం పరిధిలో విజయ డెయిరీకి సంబంధించి పాలసేకరణ కేంద్రాలు 150 ఉండగా, సుమారు 2వేల మంది పాడిరైతులు సదరు కేంద్రాల్లో పాలు పోస్తున్నారు. వారికి 15రోజులకు ఒకసారి బిల్లులు చెల్లిస్తారు. అయితే 150 కేంద్రాల్లో పాలుపోసే రైతులకు సంబంధించి బిల్లులు పెండింగ్‌లో పడ్డాయి. చిన్న బల్క్‌మిల్క్ కేంద్రాలకు బిల్లులు చెల్లిస్తున్నప్పటికీ పెద్ద కేంద్రాలకు బిల్లులు చెల్లించటంలో తీవ్రజాప్యం చేస్తున్నారు.

పాల విక్రయాలు మందగించటంతో

విక్రయాలు మందగించటంతో పాడి రైతులకు బిల్లులు చెల్లించటంతో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ పాల విక్రయాలకు సంబంధించిన కాంట్రాక్టర్‌ను నియమించటంలో పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ ఉన్నతాధికారులు తీవ్రజాప్యం చేశారు. ఇటీవల కొత్త కాంట్రాక్టర్ నియమించిని ఇంకా పాల విక్రయాలు వేగంగా జరగటంలేదు. గతంలో కాంట్రాక్టర్ లేకపోవటంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సేకరించిన సుమారు 14వేల లీటర్ల పాలలో సుమారు 13వేల లీటర్లపాలను హైదరాబాద్‌కు పంపేవారు. హైదరాబాద్‌లో పాల విక్రయాలు జరిగితేనే ఇక్కడి పాలసేకరణ కేంద్రాలకు బిల్లులు ఇస్తున్నారు. చిన్న మొత్తాలు ఉన్న బిల్లులు చెల్లించి, రూ.59లక్షల వరకు చెల్లించాల్సిన బిల్లులను పెండింగ్‌లో పెడుతున్నారు. ఫలితంగా తమ బిల్లుల కోసం పాడిరైతులు కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. దీనిప్రభావం విజయ డెయిరీ పాలసేకరణపై పడే అవకాశం ఉంది. అయితే బిల్లుల పెండింగ్‌లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని, రెండు, మూడురోజుల్లో బిల్లులు వచ్చే అవకాశం ఉందని విజయ డెయిరీ అధికారులు చెబుతున్నారు.



పట్టభద్రులల ఓటు దరఖాస్తుపై అవగాహన కల్పించాలి: అదనపు కలెక్టర్



ఖమ్మం కలెక్టరేట్, జనవరి 16: పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఇప్పటికే ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ తిరిగి ఫారం 18లో దరఖాస్తు చేసుకోవాలని దీనిపై అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ మధుసూదన్ నాయక్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో తన ఛాంబర్ నుంచి ఎలక్టోరోల్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఓటరు నమోదుపై సమీక్షించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రుల నియోజకవర్గం ఎన్నికలకు సంబందించి ఓటరు జాబితాను రూపొందించేందుకు 01-11-2020 నాటికి పట్టభద్రులైన అభ్యర్థులు ఓటరుగా నమోదు అయ్యేందుకు ఫారం 18లో తాజాగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 6 వరకు ఫారం 18 ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఫిబ్రవరి 24 2024న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ ప్రచురణ ఉంటుందని ఆయన తెలిపారు.

నేడు మంత్రి పొంగులేటి పర్యటన

నేలకొండపల్లి, జనవరి 16: రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం మండలంలో పర్యటించనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్‌ఛార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు బోదులబండ, 11.30లకు నేలకొండపల్లిల్లో పర్యటిస్తారని ఆ ప్రకటనలో తెలిపారు.

గుండెపోటుతో సీపీఎం నాయకుడి మృతి

కొణిజర్ల, జనవరి16: మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు వేముల బసవయ్య (80) గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, వేముల సాంభశివరావు, చల్లా నారాయణ, చింతనిప్పు సూరయ్య, యాసా ప్రభాకర్, జోనేబోయిన నరసింహరావు, యాసా వెంకయ్య, యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్ తదితరులు బసవయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీకి అతను చేసిన సేవను గుర్తు చేసుకున్నారు. సీపీఐ నాయకులు పీవీరావు బసవయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ద్విచక్రవాహనంపై వెళ్తుండగా గుండెపోటు..

నేలకొండపల్లి: మండల పరిధిలోని కోరట్లగూడెం గ్రామానికి షేక్.హుస్సేన్(58)గుండెపోటుతో మృతి చెందాడు. వివరాల ప్రకారం కోరట్లగూడెం గ్రామానికి చెందిన షేక్.హుస్సేన్(58)ఎలియాస్ దుబాయ్ హుస్సేన్ అనంతనగర్‌లో ఓమామిడి తోట కౌలుకు తీసుకుని అక్కడనే నివాసం ఉంటున్నాడు. మంగళవారం ఉదయం మామిడి తోట దగ్గర నుంచి వేరే చోట కౌలుకు చేస్తున్న చేను దగ్గరకు బండిపై మందు కట్టలు వేసుకుని పోతుండగా, కొద్ది దూరం వెళ్ళిన అనంతరం హఠాత్తుగా బండిపై నుంచి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. బండిపై వెళుతుండగా గుండెపోటు వచ్చి చనిపోయినట్లుగా గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య, ఇరువురు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని స్వగ్రామం కోరట్లగూడెం తీసుకుని వచ్చి అంతిమ సంస్కారాలు నిర్వహించినట్లు సమాచారం

రేపు గ్రామ గ్రామాన ఎన్టీఆర్ వర్ధంతి

ఖమ్మం రూరల్, జనవరి 16: గ్రామ గ్రామాన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు గురువారం నిర్వహించాలని టీడీపీ మండలాధ్యక్షుడు సానబోయిన శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. మండల పరిదిలోని నాయుడుపేటలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం సమావేశం మంగళవారం నిర్వహించారు. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతు ఉదయం అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహలకు పూలమాల వేసి నివాళులర్పించాలన్నారు.. పార్టీ నాయకులు కార్యకర్తలంతా భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, కష్ణయ్య, వెంకన్న, అప్పారావు, రాజు జయప్రకాష్‌గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

వాచ్‌మెన్ పై రాళ్లతో దాడి

ఖమ్మం క్రైం, జనవరి 16: నగరంలోని ఖానాపురంహవేలీ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న షాపు ముందు వాచ్‌మెన్ పై గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు మద్యం మత్తులో దాడి చెశారు. ఈ విషయం పోలీసులకు సమాచారం అందించటంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్నారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

ఖమ్మం క్రైం, జనవరి 16: నడిచి వెళ్తున్న మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ చేసిన సంఘటన మంగళవారం ఖమ్మం నగరంలో జరిగింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బ్యాంక్ కాలనీకి చెందిన విజయ కుమారి అనే మహిళ కిరాణాషాపు వద్దకు వెళ్తుండగా ద్విచక్ర వాహనంపై ఇద్దరు యువకులు వచ్చి సుమారు 12.5 గ్రాముల బంగారు గొలుసును లాక్కుని వెళ్లారు. దీంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎంఆర్ బియ్యం పంపిణీని పూర్తి చేయాలి

ఖమ్మం కలెక్టరేట్, జనవరి 16: జనవరి 31నాటికి జిల్లాలో రైసిమిల్లర్లు సీఎంఆర్ (కస్టమ్స్ మిల్లింగ్ రైస్)బియ్యాన్ని పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్ నాయక్ అన్నారు. 31 నాటికి డెలివరీ చేయని మిల్లర్లు, వారికి జమానత్ ఉన్న మిల్లర్లపై అగ్రిమెంట్ ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు ఆయన హెచ్చరించారు. మంగళవారం ఆయన సీఎంఆర్ బియ్యాన్ని నగరంలో మిల్లుల్లో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సివిల్‌సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు 31నాటికి సీఎంఆర్ బియ్యాన్ని డెలివరీ ఇవ్వని మిల్లర్లపై చర్యలు తప్పవన్నారు. రోజువారీ లక్ష్యాన్ని నిర్థేశించుకుని మిల్లుల యజమానులు దానికి అనుగుణంగా త్వరితగతంగా సీఎంఆర్ బియ్యాన్ని పంపిణీ చేయాలన్నారు.

మీ ఇల్లయితే ఇలానే కట్టుకుంటారా?

- వంద పడకల ఆసుపత్రి డిజైన్ పై భట్టి అసహనం
- ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- మధిర అభివృద్ధిపై అఖిలపక్ష నేతలతో సమీక్ష
- రోజంతా రివ్యూలు, పరిశీలనలతో బిజీబిజీగా ఉప ముఖ్యమంత్రి భట్టి



ఆసుపత్రి నిర్మాణ ప్లాన్‌ను పరిశీలిస్తున్న భట్టి

మధిరటౌన్, జనవరి 16: ప్రభుత్వ నిర్మాణాలు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా ఉండాలి కాని ఏదో హడావుడిగా డిజైన్‌లు చేసి చేతులు దులుపు కోవద్దని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను హెచ్చరించారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ గౌతమ్ ఇతర అధికారులతో కలిసి నిర్మాణంలో ఉన్న మధిర వంద పడకల ఆసుపత్రి, అసంపూర్తిగా ఉన్న స్టేడియం, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలను పరిశీలించారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి ఆసుపత్రి డిజైన్ చూసి ఆసుపత్రి ఒకచోట గేట్ ఒక చోట ఎంట్రన్స్ ఒక చోట వాస్తుకు విరుద్దంగా డిజైన్ ఎలా ఇచ్చారని మీ ఇల్లు అయితే ఇలానే కట్టు కుంటారా అని అధికారులును ప్రశ్నించారు. ఎ ప్రభుత్వ నిర్మాణం అయినా బేస్‌మెట్ కనీసం ఐదు అడుగుల ఎత్తులో ఉండేలా నిర్మించాలని, ఆసుపత్రి ముందు నీల్వ ఉన్న నీటిని చూసి కనీసం తాను వస్తున్నా అని తెలిసి కూడా శుభ్రంగా ఉంచలేక పోయారా ఎమిటి ఇది కలెక్టర్ గారు అని ప్రశ్నించారు. అనంతరం పనులు పూర్తి కాక పోయినా ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంబించిన స్టేడియాన్ని పరిశీలించారు, రన్నింగ్ ట్రాక్ పూర్తి చేయాలని, స్టేడియాన్ని పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డిగ్రీ కళాశాలను సందర్శించి తాను 2012లో డిగ్రీ సైన్స్ సెక్షన్‌ను మంజూరు చేస్తే ఒక్క సంవత్సరం నడిపి ఎందుకు మూ సి వేసారని ప్రిన్సిపల్‌ను అడిగారు, వచ్చే విద్యాసంవత్సరంలో డిగ్రీ సైన్స్ సెక్షన్‌ను పున:ప్రారంబించాలని అందుకు అవసరమైన సిబ్బందిని కేటాయించాలని అధికారులకు సూచించారు. అనంతరం శిథిలావస్థలో ఉన్న జూనియర్ కళాశాల బవనాలను పరిశీలించి నూతన భవనాలను డిగ్రీ కాలేజికి ఆనుకొని నిర్మించాలని ఇక్కడే ఇంటర్‌నేషనల్ స్కూల్‌కు స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్, వైద్య, క్రీడా, విద్యాశాఖ అదికారులు, నాయకులు పాల్గొన్నారు.

మధిర అభివృద్ధిలో భాగస్వాములు కండి

మధిర పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అఖిలపక్ష నాయకులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. మధిర నియోజకవర్గ అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేసేందుకు అన్ని రాజకీయపక్ష నాయకులతో మంగళవారం మధిరలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. మధిర అభివృద్ధికి ఏమేమి కావాలనో నాయకులను అడిగి సూచనలు, సలహాలు తీసుకొని అన్నింటినీ స్వయంగా నోట్ చేసుకున్నారు. అనంతరం వారితో మాట్లాడుతూ మధిరకు రింగ్ రోడ్డు చాలా అవసరమని ట్రాఫిక్ పట్టణంలో రాకుండా ఉండేలా రింగ్ రోడ్డు నిర్మా ణం తన మదిలో ఎప్పటి నుండో ఉందని మీ అందరి సూచనల ప్రకారం తక్షణమే రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని అదికారులను కోరతానని అన్నారు. జమలాపురాన్ని టెంపుల్ సిటీగా, ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయిస్తున్నానని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని ఎన్నికల తరువాత అభివృద్ధే తన ఎజెండా అని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తానని అన్నారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ధుర్గాప్రసాద్ మునిసిపల్ చైర్మన్ మొండితోక లత, వైస్ చైర్మన్ శీలం విద్యాలత, కౌన్సిలర్ మల్లాది వాసు కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి కిషోర్, వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, కోనా ధని కుమార్ టీడీపీ నాయకులు వాసిరెడ్డి రామనాధం, మల్లాది హనుమంతరావు, నాగేశ్వరరావు, పుల్లారావు, సీపీఎం నాయకులు శీలం నరసింహరావు, సైదులు, ఫణీంద్రకుమారి, సీపీఐ నాయకులు బెజవాడ రవి, కొండలరావు, బీజేపీ నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, పాపట్ల రమేష్ న్యాయవాది కట్టా పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



మధిర అభివృద్ధిపై అఖిలపక్ష నాయకులతో సమీక్ష నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

మధిర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగం పెంచాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. మంగళవారం మధిర లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ గౌతమ్‌తో కలిసి అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ మధిర మునిసిపాలిటీలో టెండర్ ప్రక్రియ పూర్తయి పురోగతిలో ఉన్న పనుల వేగం పెంచాలని కోరారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వీది వ్యాపారులను వారి పనులు చేసుకోనీయాలని, వినాయకుని నిమజ్జనానికి ట్యాంక్‌బండ్ కాకుండా ప్రత్యామ్నాయం చూడాలని, వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్నానాల లక్ష్మీపురం దేవాలయ అభివృద్ధికి 3.5 కోట్లతో చేపట్టనున్న పనుల డిజైన్‌ను పరిశీలించి నదికి ఇరువైపులా స్నాన ఘట్టాలను నిర్మించాలని సూచించారు. మధిర పెద్ద చెరువు, జమలాపురం చెరువు బండ్లను అభివృద్ధి పనులు చేపట్టాలని, నియోజకవర్గంలో స్వంత బవనాలు లేని గ్రామపంచాయితీలను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని, మన ఊరు మన బడి కార్యక్రమంలో మిగిలి పోయిన పాఠశాలలో పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సీఈ విద్యాసాగర్, పీఆర్ ఎస్ఈ చంద్రమౌళి, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్యామ్‌ప్రసాద్, డీఈవో సోమశేఖర్ శర్మ, డీఎంహెచ్ఓ మాలతి, ఆరోగ్య శాఖ ఈఈ ఉమామహేశ్వరరావు, పర్యాటక శాఖ అధికారి సుమన్, ఖమ్మం ఆర్డీఓ గణేష్ స్థానిక అధికారులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు భట్టి అభినందనలు

రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన జిల్లా క్రీడా కారులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అబినందించారు. స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తొర్రూరులో జరిగిన రాష్ట్ర స్థాయి, పూణేలో జరిగిన జాతీయ స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిబ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులు మంగళవారం మధిరలోని క్యాంపు కార్యాలయంలో భట్టిని కలిసారు. స్క్వాష్, బ్యాడ్మింటన్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాదించి గోల్డ్, సిల్వర్ మెడల్ జాతీయ స్థాయిలో నాల్గవ స్థానం సాదించిన క్రీడాకారులను స్కూల్ గేమ్స్ సెక్రటరీ జ్యోతి, ఫిజికల్ డైరక్టర్ ఐలయ్య భట్టీకి పరిచయం చేసారు. మంచిగా ఆడి భవిష్యత్తులో జిల్లాకు, రాష్ట్రానికి మంచిపేరు తేవాలని ఆయన అబినందించారు. అంతకు ముందు పలువురు అదికార అనదికారులు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలపగా పలువురు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

● వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలకు రైతు సంఘ నాయకుల వినతి



మంత్రి తుమ్మలకు సమస్యలు వివరిస్తున్న రైతు సంఘం నాయకులు

ఖమ్మంసంక్షేమవిభాగం, జనవరి 16: రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర రైతు సంఘం, తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, సహకారశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి తుమ్మలను కలిసిన నాయకులు రైతుల సమస్యలను వివరించారు. చిన్న, సన్నకారు మహిళా రైతుల జీవన పరిస్థితులపై అధ్యాయనం చేయాలని కోరారు. ధరణిలో తప్పులను సరిచేయాలని కోరారు. కౌలు రైతులకు ఐదు లక్షల సబ్సిడీ రుణాలను మంజూరు చేయించాలని విన్నవించారు.

న్యాయవాద సమస్యలపై కేంద్రమంత్రికి వినతి

ఖమ్మం లీగల్, జనవరి 16: కేంద్ర ప్రభుత్వ నోటరీలు అపాయింట్‌మెంట్‌తోపాటు న్యాయవాద రక్షణ చట్టం బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్రమంత్రి బీ.ఎల్. వర్మకు ఖమ్మం బార్ అసోసియేషన్ న్యాయవాది తాళ్లూరి దిలీప్‌చౌదరి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనను రఘునాధపాలెం మండలం చింతగుర్తిలో కలిసి న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పొంగులేటి సుధాకర్‌రెడ్డి సమక్షంలో వివరించారు. దేశంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులను వివరించి అడ్వకేట్స్ ప్రొటక్షన్ యాక్ట్ బిల్లును వెంటనే పార్లమెంట్ ప్రవేశపెట్టే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు దేవకీ శ్రీనివాసరావు గుప్తా, కొండపల్లి శ్రీనివాస్‌చౌదరి, రాంబాబు, దీపికారాజు, బీజేపీ నాయకుడు మండెపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్యవైశ్య సంఘం ఆర్థిక సాయం

ఖమ్మం లీగల్, జనవరి 16: ముంబైలోని ఆమిటి వర్సిటీలో బీబీఏ, ఎల్ఎల్‌బీ, కంపెనీ సెక్రటరీ చదువుతున్న దివ్వెల జ్యోతిర్మయి అనే విద్యార్థినికి చివరి సంవత్సరం ఫీజు రూ.1,14,000 ల చెక్కును ఖమ్మం ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మంగళవారం ఆమె తల్లి వెంకటలక్ష్మికి అందజేశారు. పేద కుటుంబానికి చెందిన జ్యోతిర్మయి చదువుకు సంబంధించి మొదటి సంవత్సరం ఫీజును ఆర్యవైశ్య సంఘం తరుపున అందజేయగా చివరి సంవత్సరం ఫీజును ఉమ్మడి రాష్ట్ర వైశ్యవారధి స్థాపకుడు కుర్మాల సాంబశివరావు ద్వారా అందచేశారు. మిగతా మూడు సంవత్సరాల ఫీజును సంఘం తరపున దాతలద్వారా సేకరించి విద్యార్థినికి అందజేశారు. ఖమ్మం నగరానికి చెందిన ఆమె కుంటంబ ఆర్థిక పరిస్థితిని సీనియర్ న్యాయవాది, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి దేవకీ శ్రీనివాసరావు గుప్తాకు వివరించటంతో ఆయన సంఘంలో చర్చించి విద్యార్థినికి సాయం అందేవిధంగా సహకరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గోళ్ల రాధాకృష్ణ, సెక్రటరీ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు, చెరుకూరి కృష్ణమూర్తి, చిన్ని కృష్ణారావు, వైశ్యసారధి బోనాల రామకృష్ణ, ఎన్నారై వాసవి అసోసియేషన్ అధ్యక్షుడు పందిరి శ్రీనివాసరావు, సభ్యులు జావనపల్లి రమేశ్, డాక్టర్ సముద్రాల రాములు, కొప్పారపు రజని తదితరుల పాల్గొన్నారు.

తలసీమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం

కొణిజర్ల, జనవరి 16: తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల అవసరార్థం మండలంలోని పెద్దగోపతి నందు మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమాని ఊటుకూరు రంజిత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను ప్రారంభించి మాట్లాడారు. చిన్నపిల్లలను ఆదుకునేందుకు ఇటువంటి శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. రక్తదానం చేసి వారికి కూడ ఆరోగ్యానికి చాలా మంచిదని తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రంజిత్, బాబు, నరేంద్రనాయుడు, చిన్నబాబు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, నరసింహరావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి దాసరి ఫౌండేషన్ సహకారం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ రఘుబాబు

తల్లాడ, జనవరి 16: సమాజాభివృద్ధికి దాసరి మెమోరియల్ ఫౌండేషన్ తనవంతు సహకారాన్ని అందిస్తుందని మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఎం.రఘునాథ్‌బాబు అన్నారు. తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను ప్రముఖ సినీదర్శకుడు రేలంగి నర్సింహారావుతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో దిగ్గజ దర్శక నిర్మాతలైన దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు, పద్మ దంపతుల జ్ఞాపకార్థం దాసరి మెమోరియల్ ఫౌండేషన్‌ను నెలకొల్పినట్లు వివరించారు. దాసరి నారాయణరావు, పద్మ దంపతుల సేవ స్ఫూర్తితో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన పేద విద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. నిరంతరం దాసరి దంపతుల సామాజిక సేవాభావాన్ని కొనసాగించటమే ఫౌండేషన్ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నర్సింహారావు, అసిస్టెంట్ డైరెక్టర్ అడపాల వెంకటేశ్వరరావు, దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్, కోఆర్డినేటర్ దుగ్గిదేవర అజయ్‌కుమార్, సోంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తాం

- ఎస్టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఎస్టీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న భట్టి

ఖమ్మం ఖానాపురంహవేలి, జనవరి 16: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంలో అన్నిరకాల చర్యలు చేపడతామని ఉద్యోగులు, ప్రభుత్వానికి బండి చక్రాల్లాంటివారని, రాష్ట్ర అభివృద్ధిలో సమస్యల పరిష్కారంలో నిరంతరం వారితో సమన్వయంతో ఉంటామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు. సోమవారం హైదరాబాదులో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ తెలంగాణ 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం భట్టిని ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదు లు, రాష్ట్ర అధ్యక్షుడు పోచయ్య, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియచేశారు. నాయకులు మాట్లాడుతూ నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం విద్యబలోపేతానికి కృషిచేస్తుందని ,ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతందున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రబుత్వం చేపట్టే చర్యలకు ఎస్టీఎఫ్ పక్షాన సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

ఖమ్మం రూరల్, జనవరి 16: నేటి యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్ పేర్కొన్నారు. మండల పరిదిలోని ఏదులాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 13 నుంచి 15 తేదీ వరకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి మంగళవారం బహుమతులు పంపిణి చేశారు. బషీరుద్దీన్ మాట్లాడుతు క్రీడల వల్ల మానసిక, శారీరకంగా ఉల్లాసంగా ఉంటుందన్నారు. క్రీడలు ఎప్పుడూ స్నేహపూరిత వాతవరణంలో జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఊరడి సుదర్శన్‌రెడ్డి సోమరాజు, నరసింహరావు, శేఖర్, ఉమాశంకర్, రమేష్, శ్యాంరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతుల అందజేత



బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

కారేపల్లి, జనవరి 16: మండల కేంద్రంలో సంక్రాంతి పండగ సందర్భంగా కారేపల్లి యూత్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన క్రికెట్ పోటీలలో ప్రథమ బహుమతిని దోని థండర్స్ , ద్వితీయ బహుమతిని అంబేద్కర్ నగర్‌కాలనీ జట్లు విజయంసాధించాయి. విజేతలకు నగదుతోపాటు, షీల్డ్ అందచేశారు. మంగళవారం బహుమతులు పంపిణీచేశారు.కార్యక్రమంలో మేదరిబోని, చెవుల చందు, రవీందర్, జూపల్లి రాము, పాలిక(శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు



బస్వాపురంలో పూలతో ముగ్గులు వేస్తున్న శైలజ



కల్లూరులో బహుమతి ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

వైరా, జనవరి 16: వైరాలో మకర సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను సంప్రదాయ రీతిలో జరుపుకున్నారు. వైరాలోని శ్రీహరిహరసుత అయ్యప్ప ఆలయంలో సోమవారం రాత్రి మకర జ్యోతిని ప్రజల దర్శనానికి ఏర్పాటుచేశారు. హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులు, కుటుంబసభ్యులతో సంక్రాంతిని జరుపుకున్నారు.

కూసుమంచి: మండలంలో సంక్రాంతి పంబరురాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పాలేరులో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని యువత మేలుకో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో శీలం రామకృష్ణ, కృష్ణ, శివమ్మ, విజయపాల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి పూలతో రంగవల్లులు

చింతకాని జనవరి 16: మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో ప్రకృతిలో లభించే పూలు, ఆకులతో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులు వేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు గ్రామానికి చెందిన కన్నెబోయిన శైలజ. కల్తీ రసాయన రంగుల వినియోగానికి స్వస్తి పలకాలని ఆమె పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు తన వంతుగా కృషి చేస్తున్నామని తెలిపారు. శైలజ వేసిన ముగ్గులకు మండల సోషల్ మీడియాలో విశేష ఆదరణ దక్కింది.

జీడీబీపల్లిలో ముగ్గుల పోటీలు

కల్లూరు పంచాయతీ పరిధిలో గల గోపాలదేవబోయినపల్లి గ్రామంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సత్తుపల్లి ఎంవీఐ, లయన్, సంగం వెంకటపుల్లయ్య తన తల్లిదండ్రులు సంగం శంభయ్య, తిరుపతమ్మ జ్ఞాపకార్థంగా ఈ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు లయన్ సంగం విజయలక్ష్మీ అధ్యక్షతన బహుమతులందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు మిట్టపల్లి రాఘవరావు, సంగం రామకృష్ణ, మిట్టపల్లి వెంకటేశ్వరరావు, శీలం భద్రారెడ్డి, స్వామి రెడ్డి లయన్ సంగం శ్రీరఘురామ్, కాగా న్యాయనిర్ణేతలుగా డి శిరీష, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

●ముదిగొండ: సంక్రాంతి పర్వదినాన్ని మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ముదిగొండలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మద్యం పట్టివేత

కొణిజర్ల, జనవరి 16: పోలీస్‌స్టేషన్ ముందు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఖమ్మం వైపు నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి కారు ద్వారా మద్యంను తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ శంకర్‌రావు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం కృష్ణ జిల్లా జి.కొండూరుక్‌కు చెందిన తాతా రాజేష్, పవన్‌కుమార్ ఇద్దరు స్విఫ్ట్‌డిజైర్ కారుద్వారా ఖమ్మంలో వివిధ షాపుల నుంచి మద్యాన్ని కొనుగోలు చేసి తీసుకెళ్తుతుండగా వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో ఆ కారును తనిఖీ చేయగా అందులో సుమారు రూ. 1,94,570 లు విలువ గల 168 మద్యం సీసాలను పట్టుకున్నట్లు తెలిపారు. కారు సీజ్ చేసి వారిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తల్లాడ, జనవరి 16: తల్లాడలోని జడ్పీఉన్నత పాఠశాలలో 2005-06 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఘనంగా జరిగింది. స్థానిక జడ్పీఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వవిద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఆనాటి గురువులు శివరామకృష్ణ, రామారావు, అక్బర్, కాశేశ్వరరావు, రమణలను ఘనంగా సత్కరించారు. సహపంక్తి భోజనం చేసి ఉత్సాహంగా గడిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు గొల్లమందల నాగబాబు, అప్పారావు, మురళీ, సురేష్, నరేష్, కామేశ్వరి, అనూష, నాగమణి, శంకర్ పాల్గొన్నారు.

34ఏళ్ల తర్వాత కలిసినస్నేహబంధం

తిరుమలాయపాలెం: వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు.



తల్లాడ జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థులు



తిరుమలాయపాలెంలో పూర్వ విద్యార్థులు

వారంతా ఒకచోట కలవాలని అనుకున్నారు. వారే ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బీరోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన 1990-1991బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు. మంగళవారం బీరోలు స్కూల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గురువులను ఘనంగా సన్మానించారు.ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యయులు కామేశ్వరావు, ప్రభాకర్ రెడ్డి, బ్రహ్మం, గ్రామ సర్పంచ్ వంచర్ల అలివేలమ్మ, సత్యనారాయణ రెడ్డి, పూర్వ విద్యార్థులు కె.జానయ్య, కె.భుజంగరెడ్డి, బీ.అనిల్ కుమార్, డి.భాస్కర్, పి.రామస్వామి, ఏ.కోటయ్య, బీ.సీతారాములు, రాజారత్నం, లీలావతి, అనిత, పాపమ్మ, లక్ష్మీ, రజిత మిగతా తోటి విద్యార్థులు పాల్గొన్నారు.